www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

బుధవారం, 29.05.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 228

## ప్రతిపక్ష నేతల డబ్బులపై ప్రత్యేక నిఘా

- దాడుల కోసం తిరుపతన్న ప్రత్యేక టీమ్
- తిరుపతన్న వాంగ్మూలాన్నీ వెల్లడించిన పోలీసులు
- పీఓఎల్- 2023' పేరుతో ప్రత్యేక ఎలక్షన్ వాట్సాప్ గ్రూపు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన అదనపు ఎస్పీ తిరుపతన్న ఇచ్చిన వాంగ్మూలాన్ని సైతం పోలీసులు తాజాగా బయటపెట్టారు. ఈ కేసులో అరెస్టైన రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు, భుజంగరావు కస్టడీ వేళ ఇచ్చిన వాంగ్మూలాలను ఇప్పటికే బయటపెట్టిన పోలీసులు, తాజాగా తిరుపతన్న వాంగ్మూలాన్నీ వెల్లడించారు. ప్రభాకర్‌రావు, భుజంగరావు ఆదేశాలతో దాడులు నిర్వహించినట్లు మిగతా 2లో

- మ్యూజిక్ ఎవరితో చేయించుకోవాలన్నది ఆయనకే వదిలేశాం
- కీరవాణితో నాకు సంబంధం లేదు
- జూన్ 2న తెలంగాణకి సోనియా గాంధీ
- ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీకి పాకిస్థాన్ గుర్తొస్తుంది
- ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరపాలని కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు కోరరు
- ట్యాపింగ్ హార్డ్ డిస్క్ లు ధ్వంసం చేశారు
- బ్యాకప్ హార్డ్ డిస్క్ ల కోసం వెతుకుతున్నాం
- ఢిల్లీలో నిర్వహించిన చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి



# అందెశ్రీకే పాట రూపకల్పన బాధ్యత

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియా గాంధీతో సమావేశమయ్యారు. జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ వేడుకలకు రావాల్సిందిగా ఆమెను ఆహ్వానించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్ర అవతరణ వేడుకలకు తెలంగాణ ప్రజల తరఫున సోనియా గాంధీని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. దశాబ్ధి ఉత్సవాలకు వచ్చేందుకు సోనియా గాంధీ సూత్రప్రాయంగా అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రజలకు గొప్ప పండుగ రోజు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రధాని మోదీకి పాకిస్థాన్ గుర్తొస్తుందని, పాకిస్థాన్ ప్రధాని పుట్టినరోజు వేడుకలకు ఎవరు వెళ్లారని ప్రశ్నించారు. మోదీ ఇష్టం మేరకు వెళ్లి పాక్ ప్రధానిని కౌగిలించుకున్నారని వ్యాఖ్యానించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయడం, రాజ్యాంగాన్ని మార్చడం అంశాలను లేవనెత్తితే, బీజేపీకి పాకిస్థాన్ గుర్తొస్తుందన్నారు. ఈ క్రమంలోనే 10 ఏళ్ల దేశ పురోగతి ప్రోగ్రెస్ కార్డును భారతీయ జనతా పార్టీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెడీ అవుతోంది. రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకలను అంబరాన్నంటేలా నిర్వహించాలని భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరుండి అన్నీ చూసుకుంటున్నారు. ఇక తెలంగాణ రాష్ట్ర గీతం, కొత్త అధికారిక చిహ్నాన్ని కూడా తీసుకురానున్నట్లు ఇది వరకే ప్రకటించారు. రాష్ట్ర గీతాన్ని స్వరపరచడానికి ఇప్పటికే మిగతా 2లో

## బెంగాల్‌లో అత్యధిక స్థానాల్లో గెలిచేది బీజేపీ

- ఓట్ల కోసం కోర్టులను వదల్లేదు
- జూన్ 10న మళ్ళీ బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం
- మైనార్టీలకు పెద్ద శత్రువు కాంగ్రెస్ నే
- ప్రధాని మోదీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



బంగాల్లో పట్టు సాధించాలని భారతీయ జనతా పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్ తన ఉనికి కాపాడుకునేందుకు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఈసారి బీజేపీకి అత్యధిక స్థానాలు వచ్చే రాష్ట్రంగా బంగాల్ నిలవనుందని ఓ జాతీయ వార్తా ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ చెప్పారు. బంగాల్లో అత్యధిక స్థానాల్లో తమ పార్టీ గెలవబోతున్నట్లు ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇక తన వరకు వస్తే 24ఏళ్ల నుంచి ప్రతిపక్షాలు దూషిస్తున్నాయని, దానివల్ల ఇప్పుడు తాను దూషణల నిరోధకంగా మారినట్లు తెలిపారు. గత ఎన్నికల సమయంలో 'మౌత్ కా సౌదాగర్', 'గందీ నాలీ కా కీడ' అనే వ్యక్తిగత దూషణలు ఎదుర్కొనట్లు ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. బంగాల్‌లో ఎలాంటి మోసాలు, దారుణాలు జరిగాయో కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పులే నిదర్శనమన్నారు. దురదృష్టం ఏమంటే ఓటు బ్యాంక్ కోసం చివరికి కోర్టులను కూడా దూషించే మిగతా 2లో

## ప్రజా భవన్‌కు బాంబు బెదిరింపు

- 100కు డయల్ చేసిన అజ్ఞాత వ్యక్తి
- బాంబ్, డాగ్ స్క్వాడ్ అడుగడుగునా తనిఖీలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క కుటుంబాలు నివాసం ఉంటున్న ప్రజా భవన్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. కాసేపట్లో బాంబు పేలుతుందని అజ్ఞాత వ్యక్తి డయల్ 100కు ఫోన్ చేసి చెప్పడంతో, రాష్ట్ర పోలీస్ శాఖ వెంటనే అప్రమత్తమయింది. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, సిటీ సెక్యూరిటీ వింగ్ పోలీస్ అధికారులూ అప్రమత్తమయ్యారు. హుటాహుటిన బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రజా భవన్కు చేరుకొని అడుగడుగునా తనిఖీలు చేపట్టారు. విషయం తెలుసుకున్న పంజాగుట్ట ఏసీపీ మనోహర్ కుమార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి తన సిబ్బందితో చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

ప్రజాభవన్ ఎంట్రెన్స్ నుంచి నివాసం లోపల ఉన్న అన్ని గదులను, బెడ్రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్, విజిటర్ హాల్స్, ఉప ముఖ్యమంత్రి ఛాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను అణువణువునా డాగ్ స్క్వాడ్ బృందం పోలీసులు తనిఖీలు చేశారు. దీంతో పాటు భట్టి విక్రమార్క కాన్వాయ్, కుటుంబసభ్యులు వాడుతున్న వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ తర్వాత ప్రజాభవన్లో ఉన్న అమ్మవారి ఆలయంలోనూ తనిఖీలు చేశారు.

మిగతా 2లో

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ పేరు

- కేసీఆర్‌కు తెలిసే స్కామ్ జరిగిందన్న ఈడీ
- గులాబీ బాస్ కు నోటీసులు అందజేస్తారా?
- ఇప్పటికే రెండున్నర నెలలుగా జైల్లోనే కవిత
- కచ్చితంగా కేసీఆర్ ను ప్రశ్నించనున్న ఈడీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం నమోదు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్కాం మొత్తం కేసీఆర్‌కు తెలిసే జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు కోర్టుకు చెప్పడం సంచలనంగా మారింది. ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలో కవిత తన టీం సభ్యులను కేసీఆర్‌కు పరిచయం చేశారని.. ఈ సందర్భంగా లిక్కర్ వ్యాపారం గురించి వారి వద్ద నుంచి కేసీఆర్ అడిగి తెలుసుకున్నారని ఈడీ తెలిపింది. కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనల సందర్భంగా ఈడీ కేసీఆర్ ప్రస్తావనను తీసుకు వచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక నిందితుడుగా ఉన్న గోపీ కుమారన్.. ఈ స్కాంలో కేసీఆర్ పాత్రపై స్పష్టంగా రికార్డు చేశారని ఈడీ తెలిపింది. కేసీఆర్ అధికారిక నివాసంలో జరిగిన భేటీలో మద్యం వ్యాపారంలో వివరాలతో పాటు లంచంగా ఇచ్చిన డబ్బులు.. ఇతర వివరాల గురించి మాట్లాడుకున్నారని ఈడీ స్పష్టం చేసింది. ఈడీ వాదనలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలోనూ సంచలనంగా మారనున్నాయి.

### కేసులో మొదటి సారి వెలుగులోకి కేసీఆర్ పేరు

ఢిల్లీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చినప్పటి నుండి ఎప్పుడూ కేసీఆర్ అనే పేరు ప్రస్తావన మిగతా 2లో



## కరోనా ఎఫెక్ట్ తో తగ్గిన ఆయుర్దాయం - డబ్ల్యూహెచ్‌వో

- పదేళ్లుగా పెరుగుతూ వస్తున్న ఆయుర్దాయం
- కరోనా వల్ల ఒక్కసారిగా పడిపోయిందని వివరణ
- ఒకటిన్నర సంవత్సరాలు పడిపోయిన లైఫ్ స్పాన్
- పదేళ్ల ప్రగతిని రెండేళ్లలోనే తగ్గించిన కొవిడ్

వివరాలు 2లో

## ఉద్యమంలో రేవంత్ పాత్ర ఏంటి.?

- రైఫిల్‌రెడ్డి చరిత్ర రాష్ట్ర ప్రజలకు తెలుసు
- కేసీఆర్ ఆనవాళ్లను చెరపడం ఎవరి తరమూ కాదు
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు

వివరాలు 2లో

## ఆర్టీవో ఆఫీసుల్లో ఏసీబీ రెయిడ్స్

- హైదరాబాద్ నగరంలో పలుచోట్ల తనిఖీలు
- భద్రాద్రి జిల్లాలో సైతం..
- రూ. 35 వేలు సీజ్
- ఐదుగురు ఏజెంట్లు అరెస్ట్

వివరాలు 2లో

## కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం!

చార్మినార్ అంటే మీకెందుకంత చిరాకు • సీఎంను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలుమార్లు బహిరంగంగా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేసీఆర్ తీసుకొచ్చిన టీఎస్ స్థానంలో రేవంత్ టీజీ తీసుకొచ్చారు. తాజాగా అధికారిక చిహ్నంలో మార్పులు చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ హయాంలో రూపొందించిన రాష్ట్ర అధికారిక చిహ్నంలోని కాకతీయ కళాతోరణాన్ని తీసేస్తున్నట్లు రేవంత్ ఢిల్లీ వేదికగా ప్రకటించారు. రేవంత్ నిర్ణయంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మీకు కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం.. చార్మినార్ చిహ్నం అంటే మీకెందుకంత చిరాకు అని రేవంత్‌ను సూటిగా ప్రశ్నించారు. ఇదెక్కడి మూర్ఖపు ఆలోచన అని మండిపడ్డారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ అనేవి రాచరికపు గుర్తులు కాదు.. వెయ్యేళ్ల సాంస్కృతి వైభవానికి చిహ్నాలు అని పేర్కొన్నారు. అవి వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని కేటీఆర్ గుర్తు చేశారు. జయ జయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా? "కాకతీయ" కళాప్రభల కాంతిరేఖ రామప్ప. గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే.. "చార్మినార్". వీటిన్నంటిని మిగతా 2లో

## బీజేపీకి 400 సీట్లు ఎలా వస్తాయి?

- ఆ పార్టీకి నాలుగు రాష్ట్రాల్లో ఉనికే లేదు కదా..
- ఇండియా కూటమి దేశవ్యాప్తంగా పుంజుకుంటోంది
- 400 సీట్లు వస్తాయంటూ మైండ్ గేమ్
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



బీజేపీ నాలుగు వందల సీట్లు ఎలా గెలుచుకుంటుందని ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. ఆ పార్టీకి నాలుగు రాష్ట్రాల్లో కనీసం ఉనికే లేదు కదా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమి వేగంగా పుంజుకుంటుందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లు గెలవడం ఖాయమని కేంద్రంలోని బీజేపీ పలుమార్లు ప్రచారం చేయడంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. కొన్ని రాష్ట్రాల్లో ఉనికిలో లేని ఆ పార్టీ అన్ని స్థానాలను ఎలా గెలుచుకోగలదు అని ఎద్దేవా చేశారు. అమృత్‌సర్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఖర్గే.. మోదీ సర్కార్‌పై విమర్శలు చేశారు. 'గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం భాజపా సీట్లను కోల్పోతోంది. ఈ క్రమంలోనే ఇండియా కూటమి పుంజుకుంటోంది. తమిళనాడు, కేరళ, తెలంగాణలలో భాజపా ఉనికిలోనే లేదు. కర్ణాటకలో బలంగా లేదు. మహారాష్ట్రలో బలహీనంగా ఉండగా.. పశ్చిమబెంగాల్, ఒడిశాలలో పోటీ ఉంది. అలాంటప్పుడు కాషాయ పార్టీ 400 సీట్లు ఎలా గెలవగలదు? కనీసం 200 సీట్లు రావడమూ కష్టమే'' అని ఖర్గే ఎద్దేవా చేశారు.

### నేను పదవి కోసం రాలేదు

ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే.. ఖర్గే ఉద్యోగం ఊడిపోతుందని కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించడంపై హస్తం పార్టీ నేత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ''నేను ఉద్యోగం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసుకునేందుకే వచ్చా. జూన్ 4 తర్వాత షా.. తన ఉద్యోగం గురించి మిగతా 2లో

# అందెశ్రీకే పాట రూపకల్పన బాధ్యత

**మొదటిపేజీ తరువాయి**

కీరవాణితో చర్చలు జరిపారు. తాజాగా అధికారిక చిహ్నం మార్పుతో పాటు పలు అంశాలపై రేవంత్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన ఆయన రాచరికం ఆనవాళ్లు లేకుండా తెలంగాణ అధికారిక చిహ్నం ఉండబోతుందని చెప్పారు. తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలు అని.. రాచరిక ఆనవాళ్లకు చోటు లేదని తెలిపారు. అందుకే అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం ఉండదని అన్నారు. రాజముద్ర రూపకల్పన బాధ్యతను నిజామాబాద్‌కు చెందిన ఫైన్ ఆర్ట్ కాలేజ్ ప్రిన్సిపల్ అందిచామన్నారు. సమ్మక్క, సారక్క, నాగోబా జాతర స్ఫూర్తి ప్రతీకలకి అద్దం పట్టేలా చిహ్నాన్ని రూపొందిస్తామన్నారు. పోరాటాలు, త్యాగాలకు ప్రతిబింబంగా అధికారిక చిహ్నం ఉటుందని చెప్పారు. జయజయహే తెలంగాణ పాట రాసిన అందెశ్రీకే రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సంగీత దర్శకుడు కీరవాణి వ్యవహారంతో తనకు సంబంధం లేదని.. ఎవరితో సంగీతం చేయించుకోవలనేది అందే శ్రీ నిర్ణయనికే వదిలేసానని చెప్పారు. అందెశ్రీనే కీరవాణిని ఎంపిక చేశారని.. సంగీత దర్శకుడి ఎంపికలో తన పాత్ర, నిర్ణయం లేదని సీఎం వెల్లడించారు. తెలంగాణలో అత్యంత పారదర్శకంగా పాలన సాగుతుందని చెప్పారు. ప్రత్యర్థి పార్టీలకు విమర్శించే అవకాశం కూడా ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం విషయంలో నిపుణులు తేల్చిందే పరిగణలోకి తీసుకుంటామని.. దాని ఆధారంగానే ముందుకు వెళతామన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నుముక్క విరిగిందని.. తాను ముందే చెప్పినట్లు గుర్తు చేశారు. మేడిగడ్డపై జ్యుడీషియల్ విచారణ నివేదిక తర్వాత నిర్ణయం. తీసుకుంటామని వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఫోన్ ట్యాపింగ్‌పై సమీక్ష జరపలేదన్నారు. అధికారులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంకా రివ్యూ చెయ్యలేదని వెల్లడించారు. అన్నింటికీ సీబీఐ విచారణ అడిగే హరీష్ రావు కేటీఆర్.. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీబీఐకి ఇవ్వాలని ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ అంశం అధికారులు చూసుకుంటున్నారని.. దానితో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేశారని.. బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్డ్ డిస్కులు ఎక్కడ ఉన్నాయో విచారణ అధికారులు తేల్చాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్య, కోతలు లేవని చెప్పారు. కొన్ని చోట్ల వర్షాల కారణంగా కరెంట్ సరఫరాలో అవంతరాలు వచ్చాయన్నారు. తెలంగాణలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని.. ఎక్కడా అధికార దుర్వినియోగం చేశామని ప్రతిపక్షాలు సైతం ఆరోపణలు చేయలేదని సీఎం అన్నారు.

# కరోనా ఎఫెక్ట్‌తో తగ్గిన ఆయుర్దాయం- డబ్ల్యూహెచ్‌వో

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

కరోనా మహమ్మారి కారణంగా మనుషుల ఆయుర్దాయం తగ్గిపోయిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ వో) తాజా నివేదిక వెల్లడించింది. మనుషుల జీవిత కాలాన్ని ఒకటిన్నర సంవత్సరాలు తగ్గించిందని చెప్పింది. భారత దేశంలో పదేళ్లుగా పెరుగుతూ వస్తున్న ఆయుర్దాయం కరోనా వల్ల ఒక్కసారిగా పడిపోయిందని పేర్కొంది. ఏకంగా 1.8 సంవత్సరాలు తగ్గి 71.4 ఏళ్లకు చేరిందని తెలిపింది. 2012లో భారత్ లో సగటు ఆయుర్దాయం 71 ఏళ్లకు కాస్త అటూఇటూగా ఉండేదని, కరోనా ఎఫెక్ట్ తో మళ్లీ ఇదే పరిస్థితి నెలకొందని చెప్పింది.

కరోనా మహమ్మారికి ముందు.. 2019లో భారత్ లో పౌరుల ఆయుర్దాయం 73 ఏళ్లుగా ఉండేదని వివరించింది. రెండేళ్ల పాటు ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా ప్రభావంతో పదేళ్ల పాటు పెరుగుతూ వచ్చిన ఆయుర్దాయం తిరుగుముఖం పట్టిందని చెప్పింది. అలాగే ఆరోగ్యకరమైన జీవితం గడిపే వయసు కూడా 61 ఏళ్లకు తగ్గిపోయిందని వివరించింది.

డబ్ల్యూహెచ్ వో విడుదల చేసిన వరల్డ్ హెల్త్ స్టాటిస్టిక్స్ తాజా జాబితా ప్రకారం.. అమెరికా, ఈశాన్య ఆసియాలో 2019 నుంచి 2021 మధ్య మనిషి ఆయుర్దాయం మూడేళ్లు తగ్గిపోయింది. అదే సమయంలో ఆరోగ్యకరమైన జీవిత కాలం రెండున్నర సంవత్సరాలు తగ్గింది. కరోనా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించినప్పటికీ మనిషి ఆయుర్దాయంపై దీని ప్రభావం ఒక్కో దేశంలో ఒక్కోలాగా ఉందని డబ్ల్యూహెచ్ వో సైంటిస్టులు చెప్పారు. పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో ఆయుర్దాయంపై కరోనా ప్రభావం తక్కువగా ఉంది. ఈ ప్రాంతంలో మనిషి ఆయుర్దాయం ఏడాది కన్నా తక్కువగానే పడిపోయిందని, ఆరోగ్యకరమైన జీవన కాలం కూడా రెండేళ్ల కన్నా తక్కువేనని వివరించారు.

# ప్రతిపక్ష నేతల డబ్బులపై ప్రత్యేక నిఘా

**మొదటిపేజీ తరువాయి**

తిరుపతన్న తన వాంగ్మూలంలో తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు, భుజంగరావు ఆదేశాలతో, బీఆర్ఎస్ ప్రత్యర్థులపై మెరుపు దాడులు నిర్వహించి డబ్బులు పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ విధమైన చర్యలు కోసం ఇద్దరు సీఐలు, 20 మంది కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసుకున్నామని, రోజుకు 40 నుంచి 50 మంది సెల్‌ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు చెప్పారు. 3 ఉపఎన్నికలతో పాటు ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లో తాను పనిచేసినట్లు తిరుపతన్న ఇచ్చిన వాంగ్మూలంలో పోలీసులు నమోదు చేశారు. ఇందులో భాగంగా 'పీఓఎల్ 2023' పేరుతో ప్రత్యేక ఎలక్షన్ వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసినట్లు వివరంచారు. కొన్ని సందర్భాల్లో ఎస్ఓటీ, టాస్క్‌ఫోర్స్‌లతో కలిసి పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రణీత్‌రావు ఇచ్చిన సమాచారంతో విపక్షాల సానుభూతిపరుల నుంచి డబ్బులను సీజ్ చేసినట్లు చెప్పారు. కొల్లూరులో రేవంత్ రెడ్డి మిత్రుడు గాలి అనిల్‌కుమార్ నుంచి రూ.90 లక్షలు, మరో మిత్రుడు కె.వినయ్‌రెడ్డి నుంచి రూ.1.95 కోట్లు సీజ్ చేసినట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ ఇన్‌ఫ్రా నుంచి రూ.10.5 కోట్లు, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మిత్రుడు వేణు దగ్గర రూ.3 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వినోద్‌కు సంబంధించిన విశాఖ ఇండస్ట్రీస్ నుంచి రూ.50 లక్షలు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిత్రుడు గిరిధర్ నుంచి రూ.35 లక్షలు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీరెడ్డి నుంచి రూ.90 లక్షలు, ఖమ్మంలో మంత్రి పొంగులేటి మరో మిత్రుడు, ఫెర్టిలైజర్ సంస్థ యజమాని వద్ద రూ.10 లక్షలు సీజ్ చేసినట్లు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో, కామారెడ్డిలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకొని, ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డిపై నిఘా పెట్టినట్లు తెలిపారు. మొత్తం 300 మంది సెల్ ఫోన్లు, ట్యాప్ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో, తన దగ్గర ఉన్న 3 కంప్యూటర్లతో పాటు 9 లాగర్స్‌లో ఉన్న డేటా మొత్తం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే దశాబ్దాల తరబడి సేకరించిన మావోయిస్టుల సమాచారం సైతం ధ్వంసం అయినట్లు తెలిపారు.



# ప్రజా భవన్‌కు బాంబు బెదిరింపు

**మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుతం ప్రజా భవన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. బాంబు పెట్టామంటూ ఫోన్ చేసిన వ్యక్తి కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. సెల్‌ఫోన్ సిగ్నలింగ్ ఆధారంగా కనిపెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఫోన్ చేసిన వ్యక్తి ఆకతాయా? లేక కావాలని ఉద్దేశపూర్వకంగానే ఫోన్ చేశాడా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజాభవన్లో బాంబు ఉందని ఫోన్ రావడంతో పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ విషయం ప్రచార మాధ్యమాల్లో రావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా కలకలం రేగింది.

# రాజకీయాలు నాకు సరిపడవు..

**రఘురామ్ రాజన్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ తన రాజకీయ రంగ ప్రవేశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాల్లోకి రావడం తన కుటుంబానికి ఇష్టం లేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వస్తున్న వార్తలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను విద్యావేత్తనని పేర్కొంటూ.. రాజకీయాల్లో తాను చేరడానికి తన కుటుంబానికి, తన భార్యకు ఇష్టం లేదన్నారు. రాజకీయాల్లో చేరడానికి బదులు తనకు సాధ్యమైనంత సాయం చేయాలనుకుంటున్నానని చెప్పారు. తాను ప్రభుత్వంలో ఉన్నా, లేకున్నా.. ప్రభుత్వ విధానాలు దారి తప్పితే వాటి గురించి తప్పకుండా స్పందిస్తానని స్పష్టం చేశారు. రాజకీయాల్లో ఉండాలన్నా, జనం మధ్య ఉండాలన్న తన వల్ల కాదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తెలివైన వ్యక్తి, ధైర్యవంతుడని, ఆయనకు తాను సలహాలు ఇచ్చాననుకోవడం పొరపాటే అవుతుందని రఘురామ్ రాజన్ చెప్పారు. నానమ్మ, తండ్రిని కోల్పోయిన వారి కుటుంబం గురించి తక్కువ చేసి మాట్లాడకూడదనుకున్నానన్నారు. కొవిడ్ సమయంలో రాహుల్ సరిగ్గానే వ్యవహరించారన్నారు. అయితే రాహుల్ గాంధీ వద్ద అన్ని సమాధానాల్లేవని అంగీకరించారు. కానీ అందరూ చిత్రీకరిస్తున్న దానికంటే భిన్నమైన వ్యక్తి రాహుల్ గాంధీ అని, పలు అంశాలపై ఆయనకు స్పష్టత ఉందన్నారు. రాహుల్ అభిప్రాయాలతో ఏకీభవించని వారితో చర్చలకు ఆయన సిద్ధంగానే ఉన్నారన్నారు.



# ఆర్టీవో ఆఫీసుల్లో ఏసీబీ రెయిడ్స్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఏసీబీ ఈ సారి ఆర్టీవో మీద పడింది. రాష్ట్రంలోని పలు చోట్ల ఏకకాలంలో ఆర్టీవో అధికారులు రెయిడ్స్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని మలక్ పేట, పాతబస్తీ బండ్లగూడ, టోలిచౌకి, నల్గొండ జిల్లాకేంద్రంలో ఉన్న ఆర్టీఏ కార్యాలయాల్లో సోదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు దరఖాస్తుదారుల్ని నిలిపివేశారు. మహబూబ్‌నగర్‌లోని ఆర్టీఏ ఆఫీసులో తనిఖీలు నిర్వహించిన అధికారులు ఐదుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలోని ఆర్టీఏ కార్యాలయంలో సిబ్బంది వద్ద అక్రమంగా ఉన్న రూ.35వేలు స్వాధీనం చేసుకున్నారు. చెక్‌పోస్టులో అనధికారికంగా విధుల్లో ఉన్న ఏడుగురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నారు. మహబూబాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో ఆర్టీవో గౌస్ పాషా డ్రైవర్ సుబ్బారావు వద్ద రూ.16,500 నగదు, రెన్యువల్స్, ఫిట్‌నెస్ పత్రాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆరుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.4,500, నూతన లైసెన్సులు, ఫిట్‌నెస్ పత్రాలు గుర్తించారు. కౌంటర్లలోని ఉద్యోగుల వద్ద కూడా లెక్కలు చూపని నగదు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు.

# బెంగాల్‌లో అత్యధిక స్థానాల్లో గెలిచేది బీజేపీ

**మొదటిపేజీ తరువాయి**

స్థాయికి అక్కడి అధికార పార్టీ దిగజారిందని మండిపడ్డారు. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఒడిశాలో ప్రభుత్వం మారటం వల్ల ఆ రాష్ట్ర భవిత మారనుందన్నారు. జూన్ 4న ప్రస్తుతమున్న ప్రభుత్వ గడువు ముగుస్తుందని, జూన్ 10న బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

### వారే పెద్ద శత్రువులు'

కాంగ్రెస్ పార్టీనే మైనార్టీలకు పెద్ద శత్రువు అని ప్రధాని మోదీ విమర్శించారు.' ఈసారి మా పార్టీలో కొత్త జోరు కనిపిస్తుంది. ఎవరైతే తాము దళితులు, ఆదివాసుల శ్రేయోభిలాషులమని చెప్పుకుంటారో వాస్తవంగా వారే పెద్ద శత్రువులు. రాజ్యాంగానికి వెన్నుపోటు పొడిచారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం టీఎంసీ కోర్టులను దూషిస్తోంది. దిల్లీ సీఎం రాజ్యాంగం చదివితే బాగుంటుంది. నేను 24 ఏళ్ల నుంచి దూషణలు వింటూవింటూ దూషణల నిరోధకంగా మారాను. మౌత్ కా సౌదాగర్ అని, గందీ నాలీ కా కీడ అని ఎవరున్నారు. కొందరు అనుమానాలు వ్యక్తం చేసేవారు. జమ్ముకశ్మీర్ ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొని ప్రపంచానికి ఓ సందేశం ఇచ్చారు. ఆర్టికల్ 370రద్దు తర్వాత ఐక్యత పెరిగిందనే భావన పెరిగింది. వాటి ఫలితాలు ఎన్నికల్లో కనిపించనున్నాయి' అని మోదీ తెలిపారు.

# కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం!

**మొదటిపేజీ తరువాయి**

అధికారిక గీతంలో కీర్తించి.. అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇవాళ తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారు.. రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా..? గత పదేళ్లుగా.. ప్రభుత్వ అధికారిక చిహ్నంపై.. యావత్ తెలంగాణ సమాజం ఆమోద ముద్ర ఉంది. సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకమూ ఉంది. రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో.. రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించం అని కేటీఆర్ అన్నారు. పౌరుషానికి ప్రతీకైన ఓరుగల్లు సాక్షిగా... మీ సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తాం..! తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం..! అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఉద్యమంలో రేవంత్ పాత్ర ఏంటి.?

- రైఫిల్‌రెడ్డి చరిత్ర రాష్ట్ర ప్రజలకు తెలుసు
- కేసీఆర్ ఆనవాళ్లను చెరపడం ఎవరి తరమూ కాదు
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ఉద్యమంలో రేవంత్‌రెడ్డి పాత్ర ఏమిటో చెప్పాలి?' అని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు ప్రశ్నించారు. ఆనాడు తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ఈ రైఫిల్‌రెడ్డి చరిత్ర తెలంగాణ బిడ్డలందరికీ తెలుసునని స్పష్టం చేశారు. తెలంగాణ చరిత్ర నుంచి కాకతీయులను, నవాబులను ఎవరూ చెరపలేరని అన్నారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలో గొలుసుకట్టు నేడు చెరువుల ఫలాలు పొందుతున్నామంటే అది కాకతీయుల గొప్పదనం కాక మరెవరిదవుతుందని ప్రశ్నించారు. తెలంగాణను తమదైన స్థాయిలో అభివృద్ధి పరిచిన ఘనత కూడా నవాబులకు ఉందని అన్నారు. కాకతీయులు, నిజాం నవాబులు తెలంగాణలో చేసిన అభివృద్ధిని, వారి గుర్తులను చెరిపివేయాలని ఆలోచన ఏ ఒక్కరూ చేయలేదని వద్దిరాజు రవిచంద్ర, తాతా మధు అన్నారు. చెరువులను చూసినా, చారిత్రక కట్టడాలను చూసినా కాకతీయులు, నవాబులే గుర్తుకొస్తారని తెలిపారు. కేసీఆర్ అంటే అభివృద్ధి అని స్పష్టం చేశారు. అలాంటి కేసీఆర్ ఆనవాళ్లను చెరపడం ఎవరి తరమూ కాదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్‌ది చెరగని స్థానమని తేల్చి చెప్పారు. అంతటి కేసీఆర్‌ను ఏదో చేయాలని సీఎం రైఫిల్‌రెడ్డి (రేవంత్‌రెడ్డి) ప్రయత్నాలు చేయడం.. ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కేసీఆర్ చరిత్ర సుస్థిరంగా ఉంటుందని స్పష్టం చేశారు.

# వాట్సాప్ నంబర్ కు వచ్చిన లింక్

**ఓపెన్ చేయగానే 10 లక్షలు మాయం**



**విశాలభారతి క్రైం:**

ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. పోలీసులు ఎంత అవగాహన కలిపించినప్పటికీ ఎక్కడో చోట ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడుతూనే ఉన్నారు. తాజాగా పెద్దపల్లి జిల్లాలో ఓ చికెన్ వ్యాపారి దాదాపుగా 10 లక్షలు పోగొట్టుకున్నాడు. ఈ ఘటన గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హోల్ సేల్ చికెన్ వ్యాపారి చేసే దేవేందర్ కు వాట్సాప్ నెంబర్ కు యూనియన్ బ్యాంక్ ఏపీకె లింక్ పంపారు సైబర్ నెరగాళ్లు. వెంటనే దేవేందర్ దానిని ఓపెన్ చేశాడు. దీంతో అతని బ్యాంక్‌కు ఖాతా నుండి రూ. 9.60 లక్షలు మాయమయ్యాయి. అనంతరం పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ పేరు

**మొదటిపేజీ తరువాయి**

రాలేదు. ఈ వ్యవహారం అంతా కేసీఆర్‌కు తెలియదనే అనుకున్నారు. కేసు బయటకు వచ్చిన తర్వాత ఓ సందర్భంలో కవితపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారని మీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఈ కేసు విషయంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కవితకు అండగా నిలిచింది. న్యాయపరమన సాయం అందించింది. మొదట్లో ఈడీ విచారణకు పిలిచినప్పుడు అరెస్ట్ చేయకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకున్నారు.

### ఇప్పుడే కేసీఆర్ పేరు కోర్టు దృష్టికి తేవడం వెనుక వ్యూహం ఏమిటి ?

అన్నీ కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగినప్పటికీ.. ఎప్పుడూ ఆయన పేరు తెర ముందుకు రాలేదు. అనూహ్యంగా ఈడీ .. ఈ స్కాం గురించి మొత్తం ముందే కేసీఆర్‌కు తెలుసని వాదించడం అనూహ్యంగా మారింది. గోపి కుమరన్ అనే నిందితుడు... ఎప్పుడో తన వాంగ్మూలంలో స్పష్టంగా రికార్డు చేసి ఉంటే ఇప్పటి వరకూ ఏ దశలోనూ ఆ విషయాన్ని కోర్టులకు చెప్పడం లేదా.. మరో విధంగా బయటకు తెలిసేలా చేయకపోవడం రాజకీయవర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. ఈడీ ఆషామాషీగా కేసీఆర్ ప్రస్తావన తీసుకు వచ్చి ఉండదని.. కచ్చితంగా ఆయనను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని అందుకే కోర్టు ముందు పెట్టారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### రెండున్నర నెలలుగా జైల్లో ఉన్న కవిత

మార్చి పదిహేనో తేదీన ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారు. అప్పట్నుంచి జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ పేరు బయటకు రావడంతో బీఆర్ఎస్‌లోనూ గందరగోళం ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది.



# బీజేపీకి 400 సీట్లు ఎలా వస్తాయి?

**మొదటిపేజీ తరువాయి**

ఆలోచించుకోవాలి'' అని కౌంటర్ ఇచ్చారు.

### పని తక్కువ పొగడ్తలు ఎక్కువ

బహిరంగ సభల్లో ప్రధాని మోదీ చాలా విషయాలు మాట్లాడతారు. కానీ, ఆయన తక్కువ పని చేస్తారని ఆరోపించారు. ''మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూ.72 వేల కోట్ల వ్యవసాయ రుణాలు కేంద్రం ఇచ్చింది. ఏ రోజూ ఆయన గొప్పలు చెప్పుకోలేదు. కానీ, మోదీ సర్కార్ మాత్రం చిన్న విషయాలను కూడా గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదం'' అని ఖర్గే విమర్శించారు.

# నిబంధనల మేరకే సోమ్ బ్రాండ్ మద్యం

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపెనీ తమ ఉత్పత్తులను తెలంగాణ బేవరేజ్ కార్పోరేషన్‌కు సరఫరా చేసేందుకు అనుమతినిచ్చిందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎటువంటి దరఖాస్తులు రాలేవని గతంలో ఓ ప్రెస్ మీట్ సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ఫైల్ తన వద్దకు రాలేదని, ఇప్పుడు ఉన్న ప్రోసీజర్ ప్రకారం నిర్ణయాలు తీసుకునే అధికారం బెవరేజ్ కార్పోరేషన్‌కు ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే తమ ఉత్పత్తుల సరఫరా కోసం సోమ్ డిస్టిలరీస్‌కు బేవరేజ్ కార్పొరేషన్ అమమతి ఇచ్చిందని మంత్రి వెల్లడించారు. బేవరేజ్ కార్పోరేషన్ రోజువారీ కార్యకలాపాలు తమ దృష్టికి రావని తెలిపారు. రాష్ట్రంలో హోల్‌సేల్ మద్యం సరఫరాకు కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చే ప్రక్రియ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందని మంత్రి జూపల్లి తెలిపారు. డిమాండ్ అండ్ సప్లైని బట్టి కొత్త కంపనీలకు అనుమతులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా సోమ్ డిస్టిలరీస్ తమ ఉత్పత్తులను విక్రయిస్తుందని, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని IMFL సరఫరాదారుగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఉన్న ఎక్సైజ్ పాలసీ ప్రకారమే సామ్ డిస్టిలరీస్‌తో పాటు ఇతర కంపెనీలకు మద్యం సరఫరాకు బెవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్ అనుమతులిచ్చారని తెలిపారు. ఎక్కడా కూడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు.




# ఢిల్లీ మంత్రి అతిషికి కోర్టు నోటీసులు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఆప్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ గతంలో చేసిన వ్యాఖ్యలపై ఆపార్టీ సీనియర్ నేత, మంత్రి అతిషికి ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు మంగళవారంనాడు సమన్లు జారీ చేసింది. జూన్ 29న తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు అనంతరం పార్టీ వ్యవహారాలు చూసుకుంటున్న కీలక నేతల్లో ఒకరిగా అతిషి ఉన్నారు. ఆప్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఆఫర్ చేసి పార్టీలోకి ఆహ్వానిస్తోందని ఈ ఏడాది మొదట్లో అతిషి ఆరోపణలు చేశారు. అతిషితో పాటు కేజ్రీవాల్ సైతం తమ (ఆప్) ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఏడుగురు ఎమ్మెల్యేలతో బీజేపీ బేరసారాలు సాగిస్తోందని అప్పట్లో ఆరోపించారు. అయితే ఆ ఆరోపణలను బీజేపీ ఖండించింది. తమ ఆరోపణలను నిరూపించుకునేందుకు సాక్ష్యాలు చూపించాలని ఆ ఇద్దరినీ సవాలు చేసింది. తమ ఆరోపణలపై అతిషి, కేజ్రీవాల్‌కు ఢిల్లీ పోలీసులు నోటీసులు సైతం ఇచ్చారు. ఆ తర్వాత కూడా అతిషి ఇదే తరహా ఆరోపణలు చేశారు. అతిషి ఆరోపణలను పూర్తిగా నిరాధారమని, ఆమె వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ ఢిల్లీ బీజేపీ మీడియా విభాగం హెడ్ ప్రవీణ్ సంఖర్ కపూర్ అతిషిపై పరువునష్టం కేసు వేశారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

■ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం కొంగర కలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం లోని కలెక్టర్ శశాంక రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు. పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వేదికను అందంగా అలంకరించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ ప్రమీల రాణి, సీపీఓ సౌమ్య, జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు కృషి

■ కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి గాలి బాలాజీ

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బిలో అప్రకటిత కరెంటు కోతల సమస్యల గురించి చర్చించడానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సెక్రటరీ గాలి బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం జీఈ ఆపరేషన్ కొండాపూర్ లో గరుత్మంతుడుతో సమావేశమయ్యారు.అనంతరం పిసిసి సెక్రెటరీ గాలి బాలాజీ మాట్లాడుతూ గత సంవత్సరంలో ప్రభుత్వం వైఫల్యం వల్ల ఈ సంవత్సరం విద్యుత్తు సమస్యలు ఏర్పడ్డాయని, గత ప్రభుత్వంలో రొటీన్ గా జరిగే విద్యుత్ పనుల మెయింటెనెన్స్ జరగలేదని, దానివల్ల విద్యుత్ వినియోగంపై భారం పెరిగిందన్నారు. చుట్టుకొమ్మలు కొట్టేయడం కరెంటు వైర్లు చెకింగ్ వంటి ఇతర పనులు జరుగుతున్న సందర్భంగా విద్యుత్ సరఫరాలో అప్పుడప్పుడు అంతరాయం ఏర్పడుతుందన్నారు. కాగా విద్యుత్ లోటు వలన కాదని, తెలంగాణ రాష్ట్రంలో కావాల్సినంత విద్యుత్ సరఫరా ఉందని, ఎంతమంది కొత్త కనెక్షన్ అడిగినా వెంటనే పర్మిషన్ ఇచ్చే విద్యుత్తు సరఫరా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రొటీన్ గా జరిగే విద్యుత్ మెయింటెనెన్స్ బాగా జరుగుతుందని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పొడుగు అప్పారావు, దొడ్డి రంగస్వామి, బి. ఆర్. నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొత్తగూడె ఫణీంద్ర, బచ్చు నాగమల్లేశ్వరరావు, బాబ్జి, పిడికిటి గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.




## ఆకలి రహిత ప్రపంచం సాధనలో మలబార్ గ్రూప్

■ లాభాల్లో ఐదు శాతం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు.

**ఎల్బీనగర్ విశాలభారతి:** వ్యాపార రంగంలో మలబార్ గ్రూప్ పోటీతత్వానికి నిలబడి వచ్చిన లాభాలలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేయడం అభినందనీయమని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం బ్రాంచ్ మలబార్ గ్రూప్‌లో మంగళవారం బ్రాంచ్ మేనేజర్ నాగరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి రహిత ప్రపంచం' కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, స్టోర్ హెడ్ ఇషాక్, కస్టమర్ శంకర్ లతో కలసి వరల్డ్ హంగర్ డే లోగోను విడుదల చేశారు. మలబార్ గ్రూప్ అర్జించిన లాభాల్లో ఐదు శాతం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడుతూ.. ప్రతిరోజూ నిరుపేదలకు పౌష్టిక పోషక భోజనాన్ని అందిస్తున్నారు.ఇప్పటికి అందిస్తున్న 31 వేల ఆహార ప్యాకెట్లను ఇకనుంచి 51వేల పౌష్టిక ఆహార ప్యాకెట్లకు పెంచుకుంటూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రపంచం నుండి ఆకలిని తరిమి వేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలు, ఏజెన్సీలకు మద్దతుగా మేము ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మలబార్ గ్రూప్ స్పష్టం చేసింది.



## అంగరంగ వైభవంగా వజీర్ ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్ విశాలభారతి:** టీపీసీసీ ప్రచార కమిటీకో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మల్లికార్జున వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రకాష్ గౌడ్ వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి, పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్మాట్లాడుతూ ఎంత సంపాదించిన కూడా ఎంతో కొంత సామాజిక సేవా కార్యక్రమాలకు ఉపయోగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. తల్లిదండ్రులను గౌరవించాలని ప్రేమతో, ఆప్యాయతతో చూసుకోవాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు కూడా సమాజ శ్రేయస్ కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైస్ చైర్ పర్సన్‌కు అభినందనలు

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన బర్ల మంగ జగదీశ్ కి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం లోని నివాసంలో టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు మంగజగదీశ్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జగదీశ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. జగదీశ్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, కౌన్సిలర్ జెర్కోని బాలరాజ్, టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, తుర్కయంజాల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అందేకార్ బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో హరిహర క్షేత్రం బ్రహ్మోత్సవాల ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మానవుని జ్ఞాన సంపన్నునిగా మార్చుతాయన్నారు. నిత్యం భగవన్నామస్మరణ చేయాలని సూచించారు. ఆలయాల నిర్మాణాలతో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని మానసిక ప్రశాంతత పొందుతారన్నారు. రాష్ట్రంలోని పురాతన ఆలయాల మరమ్మతులకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. బుధవారం వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కే. శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు , టిపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి , నాయకులు ఈసి శేఖర్ గౌడ్, మూడెడ్ల వెంకట్ రెడ్డి, వరికుప్పల సుధాకర్ , పూజారి రెవల్లి రాజు శర్మ , వెంకట్ నర్సింహ రెడ్డి , మోటే శ్రీశైలం, దూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం

■ టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని

**విశాలభారతి,హైదరాబాద్:** గత పదిరోజులుగా ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై, పౌర సరపరాల మంత్రిపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న బీజేపీ ఎల్పీ మహేష్ రెడ్డి తక్షణం మానుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వారం రోజులుగా పౌర సరపరాల మంత్రిపై అసత్య ఆరోపణలు చేస్తూ నిత్యం మీడియాలో ఉండడం కోసం మహేష్ రెడ్డి నీచమైన కుట్రకు పాల్పడుతూ కాంగ్రెస్ ప్రాభుత్యం పైన ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఒకరోజు 400 కోట్లు, అని ఒక రోజు 800 కోట్లు అని, 1000 కోట్ల అవినీతి అని చిల్లర ప్రకటనలు చేస్తూ బిజెపి పార్టీలో పెద్ద లీడర్ కావాలని నిజహీతిగా నిరంతరం ప్రజా క్షేత్రంలో ధాన్యం కొనుగోలులో రైతులకు పారదర్శక కొనుగోలు చేసిన ప్రభుత్వం పై శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ పై అసత్యా ప్రకటనలు చేయడం సరికాదు అని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుడిగా సవాల్ చేస్తున్న దమ్ముంటే మహేష్ రెడ్డి ఆధారాలతో భయటపెట్టాలని పిచ్చి పిచ్చి ప్రకటనలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని హెచ్చరించారు. ఇవ్వాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ పాలన కంటే వడ్ల కొనుగోలు చాలా సక్రమంగా సాగిందని కొనుగోలు చేసిన రోజులకు ఖాతాలో రుణాలు చెల్లించిన ఘనత ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.







## ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే బాబును పార్టీకి ప్రాణం పోశారు

■ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా
■ ఓయూలో పారిశుద్ధ్య కార్మికులకు చీరెల పంపిణీ

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ఆయన అభిమానులు కోరారు. మాజీ ముఖ్యమంత్రి సినీనటుడు ఎన్టీఆర్ తెదేపాను స్థాపించి పేదవాడి ఆకలి తీర్చిన గొప్ప మానవతావాది ఎన్టీఆర్ అని సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ & స్కూల్ ఆఫ్ సిబిఎన్ జాతీయ అధ్యక్షులు ఓయూ పరిశోధన విద్యార్థి తలారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట సీబీఎన్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాతి నందమూరి తారక రామారావు 101వ, జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓయూలో పనిచేస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ ఎన్ జిఓఎస్ అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మహిళలకు కార్మికులకు లేదా బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ,అవకాశాలు, చైతన్యాన్ని ప్రసాదించిన గొప్ప సంఘసంస్కర్త ఎన్టీఆర్ అన్నారు. దేశంలో ఇటు పలు రాష్ట్రాల్లో అని ప్రవేశ పెట్టిన పథకాలు మార్గదర్శకంగా పూర్తిగా నిలచాయని ధీమా వ్యక్తం చేశారు. సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ స్కూల్ ఆఫ్ సీబీఎన్ అధ్యక్షులు విద్యార్థి తలారి శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని దాని ఆశయాలని త్రికర్ణ శుద్ధితో అమలు చేస్తూ పార్టీకి ప్రాణం పోస్తూ పార్టీని ఇప్పటివరకు ముందుకు తీసుకెళుతున్న గొప్ప పరిపాల అధ్యక్షుడు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనంతరం ప్రస్తుత ఓయులో మహిళల కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంద వెంకటయ్య, సతీష్ గౌడ్ , గణేష్ యాదవ్ , విజయ్ కుమార్, గోపీ , రవి , రాము , నరేష్, శంకరయ్య , మహేందర్ , నాగరాజు , మహేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మట్టి మనుషుల పుట్ట బంగారం ఎర్రజెండా ఎదన పాటల మందారం

నల్లగొండ అంటేనే ఒక పోరాటం ఎర్రజెండా ఎదలపై పారిన నెత్తుటి సింధూరం.నల్లగొండ అంటేనే మనకు తెలియకుండానే నరాల్లో రక్తం నాట్యమాడుతది.ఒక్కరా, ఇద్దరా వందలాది మంది ప్రాణత్యాగం. భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం లక్షలాదిమందిని ఒక్కటిచేసి,అమరత్వపు జాడలను విప్లవాల ఒడిలో దాసుకున్నది. చిన్న చిన్న పిల్లలు,చిట్టి చేతులతో ఎట్టిని చేస్తూ,దొరల దగ్గర జీతముండి,బతకలేక, బాధను చెప్పలేక కన్నీళ్లను కడుపులో దాసుకొని,పల్లెలుదాటి పట్నాలకు వలసపోయి అడ్డమీద కూలీలుగా మారిన జీవితాలను ,ఆకలి మాటున అన్యాయాలను ఎదురిస్తూ, చదువులేని చీకటి గుడాలల్లో,గుడిసెల్లో అక్షరాల పొద్దయి పొడిసింది

"నా చిట్టి చేతులు చక్కని రాతలు
నేర్వలేదయ్యో నా సంకల మేడితో
సాలిరువాలులు దున్నినానయ్యో "

అని ప్రపంచమంత అక్షర కాంతుల్ని వేదజల్లింది 20 ఏళ్ళ కింద.. నల్లగొండ జిల్లా మెల్లదుప్పళ్లపల్లిలో గౌడ కులంలో పుట్టిన ఎర్రగొండ పాటల మందారం చింతల యాదగిరి అన్న.. నా చిన్నతనం నుండి అన్న పాటలు వింటూ 2003,2004 లో ప్రభుత్వం నిర్వహించిన "బడి బాట"కార్యక్రమంలో మా మండలంలో వందలసార్లు పాడాను. అప్పుడు ఆ పాటనే నాకు మంచి గుర్తింపు తెచ్చింది.ఆ తర్వాత నేను ప్రజానాట్యమండలి లో చేరాకా

"ఘనమైన చేరితే నీది ఎర్రజెండా
నీకుంది పేదప్రజల అండదండ"

అని ఎర్రజెండా గొప్పతనంపై

"వలసిల్లిపోయింది ఊరు
వల్లకాడయ్యింది నేడు"

అని పల్లెల్లో పనిలేక పట్టణాలకు వలస పోతుంటే కన్నీళ్లను కారణాన్ని చెబుతూ వలస బతుకుల జీవితవ్యధల్ని కన్నతల్లిలా కన్నీరు వలపోశాడు యాదగిరి అన్న. కులవృత్తిని చేతబట్టి,జీవనం నడవక బోరుబండి మీధ బొంబాయి కి పోయి ఊరినిడిసి ఉండలేనని పల్లె ప్రేమని కన్నతల్లిలా కడుపులో దాసుకొని

"కల్లుపొంగు నేడు పొంగిపోతున్నది
మొక్కుముస్తాదేమో
వాసానికున్నది"

కులవృత్తిని ముంచుతున్న బీరుషాపుల పై సర్వాయిపాపన్నల పాటల సమరాన్ని నడిపిండు. ప్రతి వస్తువును పాటల్లోకి వంచుకొని పల్లె ప్రేమను పాయిరంగా రాసుకున్నడు.

"ఉన్న ఊరు కన్నతల్లిని వదిలిపోలేనే
నేలతల్లి పొదుగుదాటి చేదిరిపోలేనే"

అన్ని కన్నీటి వలపోతల్ని కాలువలై పారించి

"గుండెలోన రగిలిన బాధ కన్నీరై
కారుతుంది కష్టానికి కారకులెవరో
తెలుపని అడుగుతుంది"

అని గుండులోతులోని దుక్కానికి కారణాన్ని వెతికి పాలకులను పాటతో ప్రశ్నల వర్షాన్ని కురిపించి ప్రజలతరుపున పాటల యుద్ధాన్ని ప్రకటించిండు చింతల యాదగిరి అన్న. పేదప్రజల పక్షాన ఎర్రజెండా మార్గాన ప్రజల కోసం పోరాడి ప్రాణాలను అర్పించి నెత్తుటి నేలలో అమరత్వం పొందిన అమరుల కన్నీటి గాధల్ని, నెత్తుటి ఏరుల్ని దోసిళ్ళకెత్తుకొని కన్నీటి పాటలను కైగట్టి మరణించిన అమరుల గుర్తులను,త్యాగాలను తన పాటలతో మళ్ళీ బతికించిండు.

పురిటి నొప్పుల పుడమి బాధల్ని తన కళంతో కాన్పుచేసిండు బడుగుజీవుల బతుకు కథల్ని భవిష్యత్తుకు అందించిండు. యాదగిరి అన్న పాటలు వినని పల్లెలు లేవు.అలిసిపోయిన పల్లెలు అద్దమ్మ రాతిరి కునుకుతీస్తుంటే పండువెన్నెలై పలకరిస్తడు.కోడికుసే యాల్లకు రచ్చబండకాడ బాధలన్ని చెప్పుకొని గుండెబారం దించుకోను

"ఆటాడుకుందామా
పాటపాడుకుందామా
అందరం కూసోని
మాట్లాడుకుందామ"

అని నోరున్నోళ్లు పాడాలి కాలున్నోళ్లు ఆడాలి అందరం కలిసి హాయిగా బతకాలని జీవిత తత్వాన్ని బోధిస్తడు.

ఒకటికాదు రెండు కాదు వందల పాటలు రాసి సాహిత్య ప్రపంచంలో గొప్ప పేరు సంపాదించుకున్నాడు పాటలన్ని కలిపి "తీగో నాగో ఎన్నియలో" అని గేయ కవిత్వ పుస్తకం ఆ పాటల "పరిమళం"అని పాటలు పరామర్శ అనే పుస్తకాన్ని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో "దేవేంద్ర" గారి "జగ్గరాజు"గారి ప్రోత్సహంతో పల్లె పాటల ప్రేమికుల సోపాతిగాళ్ల సహకారం తో అనేక గ్రామాల్లో సభలు నిర్వహించి పాటలను ఆవిష్కరించారు. నన్ను ప్రేమించి,నా సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మీకు

"ఏమివ్వ గలను నేనేమివ్వగలను
చేతులను జోడించి మీ రాక గమనించి
నా శిరసునే వంచి ఆర్తితో మీ
ముందు తలవంచడం తప్ప"

అని ఎంత వినమ్రంగా విన్నవించుకున్నాడో.. ఎంతో క్రమశిక్షణ కలిగిన కవి,వాగ్గేయ కారుడు మనకాలపు మహాకవి.వందల పాటలు రాసి సామాన్యంగా జీవిస్తూ కొంచెమన్న గర్వం లేని సున్నితమైన మట్టి మనిషి కల్మషం లేని గొప్పకవి ఈ నెల 30 వ తేదీన ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS )వారి పురస్కారాన్ని గుంటూరులో అందుకోబోతున్న ప్రజాకవి చింతల యాదగిరి అన్నకు గుండె నిండుగా హృదయపూర్వక శుభాకాంక్షలు..

ప్రేమతో మీ తమ్ముడు
**గోరేటి రమేష్..**



# ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు విక్రయించాలి

**వాజేడు, విశాలభారతి:** మండల పరిధిలోని పేరూరు రైతు వేదిక నందు విత్తన కొనుగోలు లో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నరసింహారావు మాట్లాడుతూ మిర్చి రైతులు డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదులు పొందాలని తెలిపారు. రసీదులతోపాటు విత్తనాల ప్యాకెట్లను జాగ్రత్తగా దాచుకోవాలని ఆయన తెలిపారు. లూజు విత్తనాలు బండ్లపై ఎవరైనా విత్తనాలు తెచ్చి అమ్మినట్లయితే వెంటనే వ్యవసాయ,పోలీస్ శాఖలకు సమాచారం అందించాలని రైతులకు సూచించారు. విత్తనాలపై ఉన్న లాట్ నెంబర్లు తేదీలను సరి చూసుకోవాలని డీలర్లు స్టాక్ బోర్డు నందు సరుకుల వివరాలు పొందుపరచాలని ఎమ్మార్పీ ధరలకు మించి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.



# నాటు సారా అమ్మిన కొన్న కేసులు తప్పవు

- నాటు సారా స్థావరాలపై దాడులు
- నాటు సారా ధ్వంసం చేసిన అధికారులు

**పినపాక, విశాలభారతి:** పినపాక మండలం దుగినేపల్లి గ్రామ పరిధిలో ప్రోహిబిషన్ & ఎక్సైజ్ మణుగూరు , ఏడుల్ల బయ్యారం పోలీస్ శాఖ వారితో కలిసి నాటు సారా తయారుచేస్తున్న ప్రదేశాలు గుర్తించి దాడులు నిర్వహించారు. ఆ దాడులలో 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, నాటు సారా కాస్తున్న మలోత్ బుజ్జి అనే మహిళను అదుపులోకి తీసుకొన్నారు. ఆమె వద్ద నుండి 5 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నారు. సదరు మహిళను విచారించగా తను పోలిశెట్టి నాగమణి అనే మహిళ నుండి నాటు సారా తయారీకి అవసరమయిన బెల్లం, పటికను కొనుగోలు చేశానని తెలిపగా బెల్లం పటిక అమ్ముతున్న సదరు మహిళపై కూడా కేసు నమోదు చేశారు. అనంతరం గ్రామంలో నాటు సారా వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. నాటు సారా తయారు చేసిన, అమ్మకం జరిపిన లేదా నాటు సారా తయారీకి అవసరమైన బెల్లం , పటిక విక్రయించిన వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని, బైండోవర్ కేసులను ఉల్లంఘించిన వారిపై లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై కిషోర్ బాబు, ఈ.బయ్యారం ఎస్సై వెంకటప్పయ్య , సిబ్బంది పాల్గొన్నారు.




# నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్

**మహబూబాబాద్, విశాలభారతి:** జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి కొత్త క్రిమినల్ LAWS (NCL) పై వర్క్‌షాప్ మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కానిస్టేబుల్ నుండి ఉన్నత అధికారుల వరకు విడతలవారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా, కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత ( BNS), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (BNSS), భారతీయ సాక్ష్యా అధినియం (BSA)2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయ డంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ఐపీఎస్ చేతన్ పండరే, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు సీఐ దేవేందర్ పాల్గొన్నారు.



# పార్టీ ప్రగతి కోసం పని చేసే ప్రతి ఒక్కరిని గుర్తిస్తాం,పదవులు ఇస్తాం

- బండి రమేష్

**విశాలభారతి,కూకట్ పల్లి:** కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. కూకట్పల్లిలోని కేరళ బస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు మేఘనాథ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని గుర్తింపు లభిస్తుందని,వారికి న్యాయం చేస్తామని వివరించారు. ఎవరు పని చేస్తున్నారు? అన్న విషయం పై అది నాయకత్వంకు పూర్తి వివరాలు వెళ్లుతున్నాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులుగొట్టిముక్కల వెంకటేశ్వరరావు,లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్,నాగిరెడ్డి, మేకలరమేష్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.





# నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్స్ తో గీతం భాగస్వామ్యం

**పటాన్ చెరు,విశాలభారతి:** అనువర్తిత అభ్యాసంపై దృష్టి సారించి, విభిన్న కోర్సులను బోధించే ప్రఖ్యాత గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, సంపూర్ణ విద్యను అందించడానికి అంకితమైన ప్రతిష్ఠాత్మక పాఠశాలల నెట్‌వర్క్ ది నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్స్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. గీతమ్ లో నిర్వహిస్తున్న ఉన్నత విద్యకు అనుగుణంగా నెక్స్ట్ జెన్ స్కూళ్లలో మాధ్యమిక విద్యను పూర్తిచేసుకునే విద్యార్థులకు మార్పును సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సహకారాన్ని ఏర్పాటు చేసుకున్నట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ భాగస్వామ్యం గురించి గీతం ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం తన హర్షాన్ని వెలిబుచ్చుతూ, నెక్స్ట్ జెన్ విద్యార్థుల విద్య, వృత్తి పర భవిష్యత్తుకు ఈ సహకారం ఒక ముఖ్యమైన పెట్టుబడిగా అభివర్ణించినట్టు తెలిపారు. క్లిష్టమైన ఆలోచనా విధానంతో యువ మనస్సులను ప్రపంచ సవాళ్లను ధీటుగా ఎదుర్కోవడంతో పాటు. పలు ఆవిష్కరణలు చేసేలా వారిని సన్నద్ధం చేస్తామని పేర్కొన్నారు. నెక్స్ట్ జెన్ స్కూళ్లలోని పాఠ్య ప్రణాళిక క్లిష్టమైన ఆలోచనా విధానాన్ని ప్రోత్సహిస్తోందని, దానికి సిద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మక అనువర్తనాలతో మిళితం చేసే గీతం విద్యాబోధన తోడై విద్యార్థుల భవిష్యత్తును మెరుగు. పరుస్తుందని తెలిపారు. నెక్స్ట్ జెన్ పాఠశాలల బహుభాషా విద్యా బోధన, ప్రాథమిక మాధ్యమంగా ఆంగ్లం, గీతం యొక్క ప్రపంచ దృక్పథాన్ని పూర్తిచేసి, విద్యార్థుల విద్యా పురోగతిని నిర్ధారిస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం బోధనా పద్ధతులలో గణనీయమైన సర్దుబాట్ల అవసరాన్ని తగ్గించడమే గాక, విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలను సమర్థంగా ఉపయోగించుకునేలా చేస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు, ఒంగోలులోని నెక్స్ట్ జెన్ స్కూళ్ల డైరెక్టర్ శ్రీకాంత్ బి. కోగంటి ఈ సహకారానికి తన మద్దతను ప్రకటిస్తూ, తను పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి, గ్లోబలైజ్ ప్రపంచంలో విజయానికి వారిని సిద్ధం చేసే సంపూర్ణ విద్యను అందించడానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. ఈ భాగస్వామ్య ప్రకటనలో ది నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్స్ నుంచి శ్రీవిద్య కోగంటి, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ (సీఎంవో) నిర్మల్ రావు తదితరులు పాల్గొన్నట్టు తెలియజేశారు.




# ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

- ఆయన నటన రాజకీయం మరువలేనిది.
- ఎన్నో సంస్కరణలు తెచ్చిన గొప్ప నాయకుడు.

**హైదరాబాద్,విశాలభారతి:** నాటన రాజకీయాల్లో నవశకానికి నాంది పలికిన ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు తార్నాక కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం తార్నాకలో ఘనంగా నిర్వహించారు. రామారావు విగ్రహాన్ని చక్కగా అలంకరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన వారందరికీ స్వీట్లు, పండ్లు, లస్సి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ఎన్టీఆర్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం తార్నాక కమ్మవారి సేవా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తెలుగు వారి గుండెచప్పుడు ఎన్టీఆర్ అని దేశస్థాయిలో ఆ చప్పుడు వినిపించారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ప్రభంజనంతో ఢిల్లీకి వణుకు పుట్టించి తెలుగు ఖ్యాతి చాటుకున్నారని తెలిపారు. పురాణ పాత్రల్లో పరకాయ ప్రవేశం చేసి ప్రజలను మెప్పించారని, అంతేకాకుండా రాజకీయాల్లోకి వచ్చి దేశ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చారన్నారు. నిరంకుశ రాజకీయాలకు ఎన్టీఆర్ ఎదురొడ్డి నిలిచిన గొప్ప సంస్కరణ వాది నందమూరి తారకరామారావు అని కొనియాడారు. పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకోవచ్చారని ఆడవారికి ఆస్తి హక్కు, పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇచ్చింది ఎన్టీఆర్ అని ఆయన వేసిన తెలుగుదేశం పార్టీ అనే చెట్టు నేడు మహా వృక్షమైందన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీ రామారావు అభిమానులు తార్నాక కమ్మవారి సేవా సంఘం ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.



# తెలుగుజాతి వెలుగు,కీర్తి ఎన్టీఆర్

- బండి రమేష్

**విశాలభారతి,కూకట్ పల్లి :** తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు నిలిచి ఉంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు 101 జయంతి సందర్భంగా వసంత నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి బండి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు ఇలాగా ఉంటాడని, తన నటన ద్వారా తెలుగు ప్రజలకు చూపించిన ఎన్టీఆర్ కీర్తి ఆచంద్రతారార్కం అన్నారు. తెలుగు జాతికి తెలుగు నేలకు గొప్ప గుర్తింపును సాధించిపెట్టిన ఘనత ఎన్టీఆర్ కు దక్కిందని స్పష్టం చేశారు.ఎన్టీఆర్ ను ఆయన చేసిన సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మర్చిపోదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్, అసోసియేషన్ ప్రతినిధులు నాగేశ్వరరావు,శివరామకృష్ణ, మధు,శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# వీరాంజనేయ శివ పంచాతీయనా ఆదిత్య నవగ్రహ దేవాలయ వార్షికోత్వంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్

**విశాలభారతి,కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ నియోజకవర్గ ఆరో వార్డు,సీతారాంపురంలోని వీరాంజనేయ శివ పంచాతీయనా ఆదిత్య నవగ్రహ దేవాలయములో ప్రత్యేక పూజలు నిర్హించారు. ఆలయ22 వ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ అధ్యక్షులు శంకర్ గౌడ్ అధ్యక్షత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు శేఖర్, సెక్రటరీ సాయిబాబా యాదవ్, జి కృష్ణ, విజయరాజు, కోశాధికారి నాగభూషణం, కమిటీ సభ్యులు గోపాల్ గౌడ్, సత్యనారాయణ రాజు, చంద్రమౌళి, గోవర్ధన్, కృష్ణ , సాంబమూర్తి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కొండా సురేఖను కలిసిన నీలం మధు

**పటాన్ చెరు,విశాలభారతి:** మెదక్ జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్ లోని ఆమె నివాసంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చేనెల 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వెల్లడి సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున అవగాహన ఉన్న ఏజెంట్లను నియమించాలని మంత్రి సూచించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం రావడం ఖాయమని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖరారైందని ధీమా వ్యక్తం చేశారు.

# మల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి!

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు:- మూడెడ్ల వెంకట్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం , విశాలభారతి** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి రాష్ట్ర మంత్రిగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మూడెడ్ల వెంకట్ రెడ్డి అధిష్టానాన్ని కోరారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకుడని ,పార్టీ పట్ల తన నిబద్ధతను చూపించిన నాయకుడనీ కొనియాడారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు 30 వేలకు పైచిలుకు ఓట్ల మెజారిటీ ఇచ్చి గెలిపించారని గుర్తు చేశారు. రంగారెడ్డికి రాష్ట్ర మంత్రిగా అవకాశం ఇవ్వాలనీ ఆయన అధిష్టానాన్ని కోరారు..




# ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నతర్పణం అందజేయడం అభినందనీయం

- కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ ఏ.ఎస్ రాజు నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో మలబార్ గోల్డ్ , డైమండ్స్ కూకట్‌పల్లి బ్రాంచ్ లో వరల్డ్ హంగర్ డే కార్యక్రమానికి మలబార్ గోల్డ్ కూకట్ పల్లి స్టోర్ హెడ్ కె.ఎస్. శ్రీనివాస్ తో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ముఖ్యఅతిథితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ కూకట్ పల్లి మలబార్ గోల్డెన్, డైమండ్స్ కూకట్ పల్లి స్టోర్ లో నిర్వహించిన వరల్డ్ హంగర్ డే కార్యక్రమం లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆకలి రాహిత ప్రచారం' సాధన దిశగా మలబార్ గోల్డ్ సంస్థ చేపట్టిన ఆహార ప్యాకెట్ల పంపిణీ రూ. 31 వేల నుండి రూ.51వేల వరుకు పెంచి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేయడం సంతోషకరమని, చుట్టూ చాలా మంది వ్యక్తులు ఆకలితో అలమటిస్తున్నారని, వారికి రోజు ఒక్క పూట భోజనం అందించి ఆకలి తీరుస్తున్న గోల్డెన్, డైమండ్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ రావు నగర్ కాలనీ సభ్యులు రాజు మరియు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటిచెప్పిన మహోన్నత శక్తి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా పనామా వద్ద ఉన్న వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .



## రుతుస్రావ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ డి ఎంహెచ్ఓ, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ అంబరీష ఆద్వర్యములో అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవము పైన 15 నుండి 49 సంవత్సరాల లోపు స్త్రీలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. రుతుస్రావ పరిశుభ్రత దినాన్ని పాటించడం వల్ల వ్యక్తులు వారి రుతు కాలానికి సంబంధించిన సవాళ్లను అధిగమించడంలో సహాయపడవచ్చునని ప్రతి సంవత్సరం మే 28న, రుతుస్రావ ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, రుతుక్రమ ఉత్పత్తుల యొక్క సముచిత వినియోగం మరియు రుతుస్రావంలో ఉన్న స్త్రీలను అపోహలకు గురిచేసే మరియు ఆరోగ్య సమస్యలకు దారితీసే పరిస్థితుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. రుతుస్రావ పరిశుభ్రత అనేది స్త్రీలు, కౌమార దశలోని బాలికలకు, రుతుక్రమం వచ్చే వ్యక్తుల గౌరవానికి ప్రతీక అని అన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాచలం, విశాలభారతి:** జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వ్యవసాయాధికారులు, విత్తన డీలర్లతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. జిల్లాలో ప్రస్తుతం నకిలీ విత్తనాల ప్రాబల్యం గురించి వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన, ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విత్తన డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలను, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. కష్టపడి కడుపు నింపే రైతులను మోసం చేస్తూ దళారులు కొంతమంది నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నష్టం వాటిల్లేలా చేస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరా, నాసిరకం ఎరువుల కొనుగోలు, విక్రయాలపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పక్కా సమాచారంతో ఎవరైనా నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాలు జరిపితే వారిపై దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు.



## తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవబోతున్నారు

**పాలకీడు, విశాలభారతి:** నిరుద్యోగ సమస్యల పట్ల పోరాడుతున్న ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న ఈ మూడు జిల్లాలలోని 34నియోజకవర్గాల్లో 32 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని అందులో ఏడుగురు మంత్రులు ఉన్నారని వివిధ ప్రజా ప్రతినిధులు, వామపక్ష పార్టీలు తెలుగుదేశం పార్టీ మరియు తెలంగాణ జన సమితి పార్టీలు బీసీ సంఘాలు అన్నీ కూడా తీన్మార్ మల్లన్నకు వెన్నుదన్నుగా ఉన్నాయని, అందువల్ల తీన్మారు మల్లన్న విజయం నల్లేరు మీద నడకల్లా సాగనున్నదని వారు అన్నారు. కాంగ్రెస్ వామపక్షాల కాంబినేషన్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ అని గతంలో ఎన్నో మార్లు రుజువైందని మళ్లీ ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లోను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ మళ్లీ రుజువు కానున్నదని వారు అన్నారు.



## ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి

- నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు

**చౌటుప్పల్, విశాలభారతి:** దండు మల్కాపూర్ గ్రామంలో ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం దేప శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలుగు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు అని అన్నారు. తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని ఓ శక్తి అని, తెలుగు జాతి ఉన్నంత వరకు వారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా ఉంటారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ఖ్యాతిని చాటిచెప్పిన నేత ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ జీవిత విశేషాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు దేప నాగేష్, బుర్ర ముత్యాలు, పబ్బు శ్రీనివాస్, యండి సాధిక్, సిలువేరు భిక్షపతి, బోంతల మాణిక్యరావు, చిట్టంపల్లి గణేష్, చందుపట్ల సాయి నేత, బుర్ర విజయ్, గుండ్ల లింగస్వామి, అప్పీసు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు కుటుంబాలకు ఆర్థిక చేయూత

- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి:** పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత పథకం బాసటగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సూర్యాపేట జిల్లా అర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న ఎఆర్ఎస్ఐ వెంకటయ్య ఆకాలంగా మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా 6 లక్షల రూపాయల చెక్కును మంగళవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయం నందు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని, భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసట ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం నందు ఏవో మంజు భార్గవి, పోలీస్ మంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, సంఘం సభ్యులు ఏ ఎస్ఐ కృష్ణ పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్




**మహబూబాబాద్, విశాలభారతి:** జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి కొత్త క్రిమినల్ LAWS (NCL) పై వర్క్‌షాప్ మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కానిస్టేబుల్ నుండి ఉన్నత అధికారుల వరకు విడతలవారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా, కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత ( BNS), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (BNSS), భారతీయ సాక్ష్యా అధినియం (BSA)2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయ డంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ఐపీఎస్ చేతన్ పండరే, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు సీఐ దేవేందర్ పాల్గొన్నారు.



## రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించాలి

- గార్ల తహసీల్దార్ కి కేఐకేఎంఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

**గార్ల, విశాలభారతి:** ప్రభుత్వం రైతాంగానికి పాత రుణాలు మాఫీచేసి కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలని రైతాంగానికి సరిపడా నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో ప్రభుత్వం సబ్సిడీపై అందించాలని, అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో గార్ల తహసిల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం రైతాంగ నీ ఉద్దేశించి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు ప్రసంగిస్తూ అలాగే యంత్ర పరికరాలను 50 శాతం సబ్సిడీ పైన దళిత గిరిజన సన్నా చిన్న కారు రైతాంగానికి ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఏకకాలంలోనే రెండు లక్షల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ఈ మధ్య కాలంలో పకృతి విలయతాండవం వడగళ్ల వర్షంతో నష్టపోయిన మామిడి రైతులను వరి ధాన్యం తడిసి నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐకేఎంఎస్ గార్ల మండల కార్యదర్శి ఎం వీరభద్రం, మండల నాయకులు వి సక్రు, ఎం. మానియా, సిద్దబోయిన మంగయ్య, బి ప్రసాద్, రాజ్ కుమార్, బి మాత్రు, ఎం బుద్ద తదితరులు పాల్గొన్నారు.



## కలశ స్థాపనతో ప్రారంభమైన హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీసు రోడ్డులో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం కలశస్థాపనతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, విశ్వక్సేన పూజ, సుందరకాండ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణమును నిర్వహించారు. కార్యక్రమానికి సుధాకర్ పి వి సి అధినేతలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు ఇన్చార్జి కార్యనిర్వాహణాధికారి వై.శ్రీనివాసరెడ్డి అర్చకులు దరూరి శ్రీ రామానుజాచార్యులు దరూరి శ్రీధరాచార్యులు, దరూరిశ్రీనాథ చార్యులు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, భక్తులు పబ్బా రామమూర్తి, జయ ప్రద, కొత్తా రజనీ ,శ్రీరంగం రాము, మీలా రవి శంకర్ దేవాలయ క్లర్క్ దేవేంద్ర చారి, కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చిట్యాల, విశాలభారతి:** పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ వేతనాలను సకాలంలో ఇప్పించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల లో మంగళవారం నాడు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఏండ్ల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నా సకాలంలో వేతనాలు అందించకపోవడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ కార్మికునికి మూడు, నాలుగు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, సమ్మె కాలంలోని వేతనాలు కూడా ఇప్పటివరకు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు సకాలంలో పరిష్కరించకపోతే ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి స్థానిక యం పి డి ఓ యస్ పి జయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు మాజీ యం పి టి సి మెంబర్ నెలికంటి నర్సింహా, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మహంకాల బాలమ్మ, యూనియన్ నాయకులు వలిగొండ లింగయ్య, కాసర్ల యాదయ్య, ముదిగొండ లలిత, మహంకాళ సత్తెమ్మ, మేడి లక్ష్మమ్మ, జయమ్మ, మీనమ్మ, మేడి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

- స్ట్రాంగ్ రూమ్ లని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ
- అనిశెట్టి దుప్పలపల్లి బ్యాలెట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ఠ భద్రత

**నల్లగొండ, విశాలభారతి:** వరంగల్ ఖమ్మంనల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓటింగ్ ప్రక్రియకి జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాలెట్ బాక్స్ లు అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచడం జరిగింది. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూంలని యస్.పి చందనా దీప్తి ఐపిఎస్, కలెక్టర్ హరిచందన దాసరి ఐఎఎస్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా 24/7 సాయుధ రక్షణలో ఉంటూ ప్రహర కాస్తూ, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు.

## మారుతి కాలేజ్ నేరపూరిత చర్యలను అరికట్టాలి



**భద్రాచలం, విశాలభారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ భద్రాచలం మారుతి నర్సింగ్ కళాశాలలో పగిడిపల్లి కారుణ్య(18) మృతికి గల కారణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది. కళాశాల యాజమాన్యం స్టాఫ్ నర్సింగ్ రిజిస్ట్రేషన్ కౌన్సిల్, టీఎస్ పారామెడికల్ బోర్డు, ఇంటర్మీడియట్ బోర్డు లను తప్పుదోవ పట్టించి ఏజెన్సీ ప్రాంతంలో అనుమతులు పొందింది, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అనుబంధంగా మారుతి ఎడ్యుకేషనల్ సొసైటీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, మారుతి పారామెడికల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ పేర్లతో రెండు నర్సింగ్ కళాశాలలు నిర్వహిస్తున్నారు. ఒక కళాశాలలో బిఎస్సీ నర్సింగ్, మరో కళాశాలలో బిఎస్సీ నర్సింగ్ తో పాటు,ఎంఎస్సీ నర్సింగ్, పోస్ట్ బేసిక్ నర్సింగ్ కోర్సులు నిర్వహిస్తున్నారు.రెండు కళాశాలల బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు ఒకే చోట తరుగుతులు నిర్వహిస్తున్నారు. ఇందిరా మార్కెట్ లోని ఇంటి నెం 8186 ఒకే భవనంలో మూడు కళాశాలలు నిర్వహిస్తున్నారు. మూడు కళాశాలలు ఒకటి కాళోజీ యూనివర్సిటీ అనుబంధంగా, ఒకటి పారామెడికల్ బోర్డు అనుబంధంగా, మరొకటి ఇంటర్మీడియట్ బోర్డు అనుబంధ కళాశాలలు ఇది అత్యంత నేరపూరిత చర్య, ఒకే బిల్డింగ్ అడ్రస్ తో 3 కళాశాలలకు అనుమతులు పొందారు. ఒక నర్సింగ్ కళాశాలకు అనుబంధంగా 100 పడకల పేరెంట్ హాస్పిటల్ ఉండాల్సి ఉండగా ఏజెన్సీ ప్రాంతలో కళాశాలలకు 100 పడకల ఆసుపత్రి మినహాయింపు ఉంది, ఏజెన్సీలో సేవ పేరుతో ఏర్పాటు చేసిన కళాశాల అసలు ఆంతర్యం 100 పడకల పేరెంట్ ఆసుపత్రి నుండి మినహాయింపు పొందడం కొరకే, ఈ మేరకే రెండు నర్సింగ్ కళాశాలలు 100 పడకల ఆసుపత్రి నుండి మినహాయింపు పొందాయి.

## చలివేంద్రంలో నీరు కరువు

- చలివేంద్ర ప్రదేశానికి శుభ్రం చేయని వైనం
- ప్రతిరోజు మంచినీటి మార్చని వైనం
- విశాల భారతి పేపర్ రాస్తేనే రెండు రోజులు శుభ్రం చేశారు.



**కురవి, విశాలభారతి:** మండలం బంచరాయితండ గ్రామపంచాయతీ వారు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని బంచరాయితండలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మంగళవారం ఆ చలివేంద్రంలోని రెండు కుండలలో తాగునీరుని మాత్రం నింపలేదు. దీంతో దహర్తిని తీర్చుకోవడానికి విచ్చేసిన ప్రజలు వెనుతిరిగి వెళ్తున్నారు. సిబ్బంది వేసవి కాలం మొత్తం మంచినీటిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. చలివేంద్రాన్ని పరిశుభ్రం చేయని వైనం. చలివేంద్రంలో ప్రతిరోజు మంచినీటిని మార్చి గ్రామ ప్రజలను అందించాలి. కానీ కుండలో ప్రతిరోజు నీరు పోయేక గాడ నిద్రలో ఉన్న పంచాయతీ. చలివేంద్రం ప్రదేశాన్ని ప్రతిరోజు పరిశుభ్రం చేయాలి కానీ బంచరాయితండ చలివేంద్రాన్ని శుభ్రం చేయకుండా చుట్టూ గడ్డిని మొలపిస్తున్నారు. అదేవిధంగా కుండను గ్లాస్ ను పరిశుభ్రం చేయకుండా కుండలో మంచినీరు పోయకుండా గాలికి వదిలేశారు. ప్రజలు గ్రామాల నుండి పట్టణ కేంద్రానికి వెళ్లి తిరిగి వచ్చినప్పుడు చలివేంద్రంకెళ్ళి చూస్తే చలివేంద్రంలో నీరు కరువు. ఎండలు తీవ్రత ఎక్కువ పెరిగిపోతున్నాయి దాంతో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు వచ్చే ప్రజలు బాటసారిలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతయని ఏర్పాటు చేస్తే మూడు నాలుగు ముచ్చట చేసి చలివేంద్రం కుండలో నీరు పోయాక గాలికి వదిలేశారు. విశాల భారతి పేపర్ కథనం రాస్తే రెండు రోజులు పరిశుభ్రం చేశారు కానీ ఆ తరువాత ఆడింది ఆట పాడింది పాట అన్నట్టుగా వదిలేశారు.



# విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

**చిట్యాల, విశాలభారతి:** మండల పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ క్రీడా మరియు యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హాకీ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో క్రీడాకారులకు విద్యార్థులకు పండ్లు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను తమదైన రీతిలో ఉపయోగించుకుంటున్నారని మన జాతీయ క్రీడా అయినా హాకీ నేర్చుకోవడం ఎంతో సంతోషంగా ఉందని క్రీడల వల్ల మానసిక శారీరక ఉల్లాసాన్ని క్రీడల వల్ల భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు కూడా దొరుకుతాయని భవిష్యత్తుని వెలుగు బాటలో దిద్దుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు లవ కుమార్, హాకీ కోచ్ గంగాపురం రాము, కబడ్డీ క్రీడాకారుడు ఎలుగు శేఖర్, జాతీయ హాకీ క్రీడాకారిణి మర్రి కల్పన, సీనియర్ హాకీ క్రీడాకారుడు ఉయ్యాల నరేష్, ఉపాధ్యాయులు కూనూరు మధు విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పోలీస్ శిక్షణా తరగతులు ప్రారంభం

- **తరగతులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**భద్రాద్రి, విశాలభారతి :** దేశంలో నేర,న్యాయ వ్యవస్థలో పూర్తిగా మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించబడిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినియం2023. ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి.అందువలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉన్న పోలీసు అధికారులు,సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ రోజు కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది కొరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉమెన్స్ కళాశాల నందు ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్




ప్రకారం,ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి (ఐ పి సి)1860, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సి ఆర్ పి సి )1973, మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్1872 లను రీప్లేస్ చేయనున్నాయని అన్నారు.ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం మరియు వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని తెలిపారు.ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష పడేవిధంగా చేయడం,బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి సారిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్,3టౌన్ సీఐ శివ ప్రసాద్, ఎస్సైలు, తరగతులకు హాజరైన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఆర్ ఎస్ఐ కుటుంబానికి భద్రత చెక్కు

- **అందించిన కమిషనర్ తరుణ్ జోషి**

**విశాలభారతి,హైదరాబాద్:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తూ 2023 నవంబర్ నెలలో ప్రమాదవశాత్తూ మరణించిన ఏఆర్ఎస్ఐ ఫైజల్ అలీ కుటుంబ సభ్యులకు కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ ఏడు లక్షల తొంభై వేల రూపాయల భద్రత చెక్కును అందించారు. పెన్షన్ మరియు ఇతర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- **తెలుగుజాతి గర్వించగల మహోన్నతవ్యక్తి ఎన్టీఆర్**

**చిట్యాల, విశాలభారతి:** తెలుగుజాతి గర్వించగల మహోన్నతవ్యక్తి దివంగత నందమూరి తారకరామారావు ( ఎన్టీఆర్) అని తెలుగుదేశం పార్టీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశం గౌడ్, సీనియర్ నాయకుడు సీమ లింగయ్యలు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకు లు, ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, గుడ్డ అవసరాలను గుర్తించి సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్ళు అన్న మాటను త్రికరణ శుద్ధిగా నమ్మి తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారం చేపట్టి, వెనుకబడిన కులాలలో రాజకీయ స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశాడని తెలిపారు. సమ సమాజ స్థాపనకు పునాది వేసి వారికి రిజర్వేషన్లు కల్పించి, గెలిపించి, పదవులను కట్టబెట్టిన ప్రజా నాయకుడు అని పేర్కొన్నారు. ప్రజల వద్దకే పాలన కోసం రెవెన్యూ మండలాలు, మండల పరిషత్ లను ఏర్పాటు చేశారన్నారు. ఆడపిల్లలకు ఆస్తిలో సగం వాటా, పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, రాజకీయాల్లో ఉన్నత స్థానాలను కల్పించాడని వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాసచారి, రాచకొండ వెంకటేశం, మస్కు వెంకటేశం, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జూన్ 4 న నిర్వహించ నిన్న కౌంటింగ్ ఏర్పాట్ల పైనమంగళవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించనున్న కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డేవిడ్, ఏడి గ్రౌండ్ వాటర్ సురేష్, సిపిఓ సుబ్బారావు డిహెచ్ఎస్ఓ మరియన్న, ఏవో వెంకట రమణ, తాసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎలక్షన్ సూపర్డెంట్ పవన్, కలెక్టరేట్ సూపర్డెంట్ భద్రకాళి రమణి తదితరులు పాల్గొన్నారు.

# విలువైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

- **గ్రంథాలయ ఉద్యోగులను అభినందించిన కలెక్టర్**

**సూర్యాపేట, విశాలభారతి:** గ్రూప్స్, డి.ఎస్.సి కి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉపయోగ పడే విలువైన పుస్తకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో గ్రంథాలయంలో అందిస్తున్న వసతుల పై అడిగి తెలుసుకున్నారు. గ్రూప్స్, డి.ఎస్.సి పరీక్షల సమయం దగ్గరగా ఉన్నందున విజయవకాలు చేరాలంటే ఎక్కువ దృష్టి పెట్టి చదవాలని సూచించారు. గ్రంథాలయంలో గ్రూపు 1 పరీక్షలకు మరియు ఇతర పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు అన్ని పరీక్షలలో విజయం సాధించాలని అందరికీ తన అభినందనలు తెలిపారు. అదేవిదంగా గ్రంథయాలంలో బోర్ అవసరం ఉన్నదని సిబ్బంది తెలుపగా బోర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని , గ్రంథాలయంలో గ్రూప్స్, డి.ఎస్.సి కి ఉపయోగ పడే పుస్తకాలు విద్యార్థిని విద్యార్థుల కోరిన విధంగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయాన్ని



ఉదయం 8 నుండి అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రంథాలయాన్ని శుభ్రంగా విద్యార్థులకు అన్ని వేళలలో అందుబాటులో ఉంటున్న గ్రంథాలయ ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు .ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సెక్రటరీ సీతారామశాస్త్రి, రంగారావు, శ్యామ్ సుందర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి

**కోదాడ, విశాల భారతి:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఓరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు వన్నె తెచ్చిన మహనీయుడని, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్దపీట వేసి సినీ రంగం, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ప్రజల ఆధర అభిమానాలు పొందడంతో పాటు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో తెలుగు ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని అన్నారు. తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొల్లు వెంకటేశ్వరరావు, ముంద్రా మల్లికార్జున్, వేమూరి సురేష్, యర్ర లక్ష్మీనారాయణ, మైక్ నాగుల్, గౌను శ్రీనివాస్ గౌడ్, రంగాచారి, అప్పారావు, టేకుమట్ల దుర్గారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందజేత

- **ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతనివ్వాలి**

**కోదాడ, విశాలభారతి:★** ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతను అందించి ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఫోటోగ్రాఫర్ కు, దొరకుంట గ్రామానికి చెందిన మరొక ఫోటోగ్రాఫర్ కు ఆ సంఘ కుటుంబ భరోసా నిధి నుండి ఇరువురి కుటుంబాలకు పదివేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ లను ప్రభుత్వం గుర్తించి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు చేయూతను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ ఆపదలో ఉన్న తోటి ఫోటోగ్రాఫర్లను ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుంకుంట్ల లాలు, కోదాడ అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, గొట్టం రవి, నగేష్, ఉపేందర్, సప్తగిరి, కలర్ ల్యాబ్ వాసు, శ్రీరామ్, ఎస్ ఎస్ శ్రీను, హరీష్, రమేష్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సౌడమ్మ జాతర

**సూర్యాపేట, విశాలభారతి:** సౌడమ్మ జాతర సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో రెండవ రోజు మంగళవారం వైభవంగా కొనసాగింది. యాదవులు జాతరలో భాగంగా దేవతల పెట్టే వద్ద చంద్ర పట్నం వేసి పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా రావడంతో దేవాలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. సాంప్రదాయంగా అలంకరించిన బోనాలతో మహిళలు ఊరేగింపుగా వచ్చి దేవతలకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బేరి చప్పుల్లతో,ఆటపాటలతో యాదవులు సందడి చేశారు. పొడుపు గొర్రె, మానిక్యమ్మ వేషధారణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం నెల వారం నిర్వహించడంతో జాతర ముగియనున్నట్లు యాదవ కుల పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్రాజు లింగయ్య, గుండెబోయిన అంజయ్య, జాల నరసయ్య, జాల జానయ్య, ఉప్పల సౌడయ్య, భయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఋతు చక్రంపై అవగాహన పెంచుకోవాలి

**కోదాడ, విశాలభారతి:** రుతుస్రావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం పరిధిలో ఉన్న మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ రుతుస్రావంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ఋతు చక్రంలో ఎక్కువగా రక్తస్రావం అవ్వడాన్ని అధిక ఋతుస్రావం అంటారని ఇవి 35 రోజులలోనే మామూలుగా కంటే ఎక్కువగా పోవచ్చు, ఇంకా ఎక్కువ రోజులు జరగవచ్చునని దీనికి రక్తం గడ్డ కట్టడంలో దోషాలు, హార్మోనులకు సంబంధించిన పొరపాట్లు, గర్భాశయం లోపలి పొరకు సంబంధించిన వ్యాధులు ముఖ్యమైన కారణాలని తెలిపారు. కొందరిలో నొప్పి కూడా ఉండవచ్చునని సమస్య వస్తే వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. కౌమార బాలికలకు ప్రత్యేక అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరినాథ్, డాక్టర్ శ్రావణి, రత్నమేరి, శైలజ, మహేష్, విజయ్ కుమార్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మంజుల, మహేశ్వరి, రమాదేవి, రమ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిఎంఆర్ డెలివరీ జూన్ 15 నాటికి పూర్తి చేయాలి

- **సిఎంఆర్ పెట్టని వారిపై చర్యలు**
- **జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**

**సూర్యాపేట, విశాలభారతి:** ఖరీఫ్ సీజన్ 23 24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని జూన్ 15లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో సీఎంఆర్ రైతు డెలివరీ పై సమీక్షించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ జూన్ 15 కల్లా పూర్తి చేయాలని నిర్దేశత సమయంలోగా మిల్లుల వారిగా తమ కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. సీఎంఆర్ బకాయి ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సీఎంఆర్ అప్పగించకపోతే అట్టి మిల్లులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు, సివిల్ సప్లై డిఎం రాములు, డిఎం మార్కెటింగ్ సోమశేఖర్ శర్మ, ఏఎస్ఓ పుల్లయ్య, కోదాడ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు, సెక్రెటరీ, మధు, జయప్రకాష్, సూర్యాపేట సెక్రెటరీ చంద్రశేఖర్, డిటిసిఎస్ లు రామ్రెడ్డి, రాజశేఖర్, నాగలక్ష్మి, విజయ శేఖర్, 50 మిల్లులకు చెందిన యజమానులు పాల్గొన్నారు.



# యుగపురుషుడు నందమూరి తారక రామారావు

- **ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు**

**భద్రాచలం, విశాలభారతి:** నందమూరి తారకరామారావు ఒక యుగ పురుషుడని పేదల అభ్యున్నతం కోసం పనిచేసిన మహాత్ర నాయకుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసన్ షేక్ అజీమ్ లు అన్నారు. మంగళవారం నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా భద్రాచలం కూనవరం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్నికల నిబంధనవలికి అనుగుణంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి భారీ కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సరోజినీ వృద్ధాశ్రమంలో 150 మంది వృద్ధులకు పాలు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవా కార్యక్రమాలు అదేవిధంగా పరిపాలన విధానాలు ప్రజా సంక్షేమ పథకాలు ఎన్టీ రామారావు వచ్చిన తర్వాతే భారతదేశం లో ప్రజా సంక్షేమం అంటే ఏంటో తెలిసిందని అన్నారు. ప్రతి పేదవాడికి కూడు గుడ్డ నీడ అనే నిదానంతో పార్టీ పెట్టి 9 నెలల లోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన నిజమైన నాయకుడు ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు. అదేవిధంగా రెండు రూపాయలకే కిలో బియ్యం సగం రేటుకే జనతా వస్త్రాలు పేద ప్రజలకు పక్కా ఇల్లు మహిళలకు ఆస్తిలో సగభాగం దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు పద్మావతి యూనివర్సిటీ బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు దేశంలోనే మొట్టమొదటిసారిగా మైనారిటీలకు మైనార్టీ కార్పొరేషన్ ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

7

బుధవారం,
29.05.2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily



# గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి లాంటి కొత్తదనమున్న చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తారు

**గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ**

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు, ప్రచార చిత్రాలకు విశేష స్పందన లభించింది. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మే 28వ తేదీన సాయంత్రం హైదరాబాద్ లోని ఎన్ కన్వెన్షన్ లో ప్రీ రిలీజ్ వేడుకను వైభవంగా నిర్వహించారు. మే 28న యుగపురుషుడు నందమూరి తారక రామారావు గారి జయంతి. గతేడాది ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" ఫస్ట్ లుక్ విడుదల చేసిన నిర్మాతలు, ఈ ఏడాది ఎన్టీఆర్ 101వ జయంతికి ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి 'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేయడం మరో విశేషం. ఈ కార్యక్రమంలో "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" నుంచి "గిరి గిరి" అనే మాస్ సాంగ్ ను బాలకృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. 'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ముందుగా నాకు జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లో ఆయన ప్రతిరూపంగా నిలిపినందుకు, దైవాంశ సంభూతుడు, విశ్వానికే నటవిశ్వరూపం ఎలా ఉంటుందో చూపించిన కారణజన్ముడు, నా తండ్రి, నా గురువు, నా దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, కళాప్రపూర్ణ శ్రీ నందమూరి తారక రామారావు గారికి, ఆయన 101వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను. ఎన్ని సినిమాలు చేసినా కూడా ఇప్పటికీ ఒక సినిమాలో డైలాగ్ చెప్పాలంటే టెన్షన్ పడతాను. అదే కాపాడుతుంది అనుకుంటా. సినిమా అంటే అంత పాషన్. ఈ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నిర్మాతలు నాగవంశీ గారికి, సాయి సౌజన్య గారికి ఆల్ ది బెస్ట్. నాన్నగారి 101వ జయంతి సందర్భంగా ఈ సినిమా వేడుక జరగడం సంతోషంగా ఉంది. మనకి సంక్రాంతి, ఉగాది ఎలాగో.. ప్రతి సంవత్సరం మే 28న కులాలకు, మతాలకు అతీతంగా అందరూ జరుపునే పండుగ రామారావు గారి జయంతి. అలాంటి రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. ముందుగా మా సోదరుడు విశ్వక్ సేన్ గురించి చెప్పాలి. ఒక తల్లి కడుపున పుట్టకపోయినా.. బయట చూస్తే ఎవరైనా మమ్మల్ని కవలలే అంటారు. సినీ పరిశ్రమలో కొంతమందితోనే నేను చాలా సన్నిహితంగా ఉంటాను. విశ్వక్ కి సినిమా అంటే పాషన్. విశ్వక్ సినీ ప్రయాణాన్ని మొదటి నుంచి చూస్తున్నాను. తను కూడా నాలాగే సినిమా సినిమాకి, పాత్ర పాత్రకి కొత్తదనం చూపించాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. అలాగే ఉడుకు రక్తం, నాలాగే దూకుడుతనం కూడా ఉంది. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అనే టైటిల్ విభిన్నంగా ఉంది. టైటిల్ తోనే సినిమా పట్ల ఆసక్తి కలుగుతోంది. ట్రైలర్ చాలా బాగుంది. గోదావరి అందాలతో పాటు, మంచి ఎమోషనల్ గా ఉంది. మంచి కిక్కిచ్చే సినిమాలా ఉంది. నిర్మాత నాగవంశీ, సోదరుడు విశ్వక్ సేన్ కలయికలో వస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా బాగుంటుంది. మనం ఎప్పుడూ కొత్తదనం ఇవ్వాలి. అది నేను మా నాన్నగారి దగ్గర నుంచి నేర్చుకున్నాను. మనం కొత్తదనం ఇస్తే ప్రేక్షకులు ఖచ్చితంగా ఆదరిస్తారు. ఈ సినిమాలో ఆ కొత్తదనం కనిపిస్తుంది. అలాగే దర్శకుడు కృష్ణ చైతన్య. నేను బాలకృష్ణుడిని, ఈయన కృష్ణచైతన్య.. అదీ తేడా. అంతకముందు మా నారా రోహిత్ తో 'రౌడీ ఫెలో', నితిన్ తో 'ఛల్ మోహన్ రంగ' చేశారు. ఆ రెండు సినిమాలు ఆదరణ పొందాయి. ఈ సినిమా కూడా ఖచ్చితంగా ప్రేక్షకుల మెప్పు పొందుతుంది. ఈ సినిమలో ఇద్దరు ముద్దుగుమ్మలు ఉన్నారు నారి నారి నడుమ మురారిలా. అంజలితో కలిసి 'డిక్టేటర్' సినిమా చేశాను. మంచి మనిషి. అలాగే నేహా శెట్టి కూడా డీజే టిల్లు తో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకుంది. విశ్వక్ సేన్ ని అతని తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సహిస్తున్నారు. అలాగే నా తనయుడు మోక్షజ్ఞ కూడా సినీ రంగంలోకి వస్తాడు. వాడికి ఈ తరం హీరోలు విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ, అడివి శేష్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని చెబుతుంటాను. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్." అన్నారు.

# మోడ్రన్ లక్ష్మీదేవి 'పద్మ'




ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో రూపొందుతున్న కల్కి 2898 ఏడీ సినిమా పై అంచనాలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి. ఇటీవల బుజ్జీ ని పరిచయం చేయడం ద్వారా అంచనాలు మరింతగా పెంచారు. ఆకాశమే హద్దు అన్నట్లుగా పెరుగుతున్న అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. కల్కి లో ప్రభాస్ ను భైరవ గా చూడబోతున్నాం. ఇక అమితాబచ్చన్ ను అశ్వత్థామ పాత్రలో చూపించబోతున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే అధికారికంగా రివీల్ చేయడం జరిగింది. ఇతర పాత్రల పేర్లు ఏంటి, వారు ఎలా ఉండబోతున్నారు అనే విషయమై సస్పెన్స్ నెలకొంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునేను హీరోయిన్‌గా నటింపజేయడం జరిగింది. ఆమె కు సంబంధించిన లుక్ ను ఇప్పటికే రివీల్ చేశారు. అయితే ఆమె పాత్ర పేరు విషయంలో మాత్రం సస్పెన్స్ కొనసాగుతోంది. ప్రస్తుతం కల్కి లో దీపిక పదుకునే యొక్క పాత్ర మరియు ఆమె పేరుకు సంబంధించిన విషయాలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో దీపికా పదుకునేను పునర్జన్మ పొందిన లక్ష్మిదేవి పాత్రలో చూడబోతున్నామట. అంటే మోడ్రన్ లక్ష్మి దేవిని పద్మ అనే పేరుతో కల్కి లో దర్శకుడు చూపించబోతున్నాడు. ప్రభాస్ మరియు దీపిక పదుకునేల మధ్య ఉండే సంబంధం, ఇద్దరి కాంబో సన్నివేశాలు ఎలా ఉంటాయి అనేది ప్రతి ఒక్కరికి ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాను జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. కల్కి సినిమాలో యూనివర్శల్ స్టార్ కమల్ హాసన్ ప్రధానమైన పాత్రలో కనిపించబోతున్నాడు. దుల్కర్ సల్మాన్, దిశా పటానీతో పాటు ఇంకా ఎంతో మంది స్టార్స్ ఈ సినిమాలో కనిపించబోతున్నారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమా హాలీవుడ్ లో సైతం విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. రూ.700 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను రూపొందించారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా రూ.1500 కోట్ల నుంచి రూ.2000 కోట్ల వరకు వసూళ్లు చేస్తుందనే నమ్మకంను యూనిట్ సభ్యులతో పాటు ప్రభాస్ ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ కి ఉన్న స్టామినా నేపథ్యంలో కల్కి వసూళ్ల పై అందరిలో ఆసక్తి నెలకొంది.

# నందమూరి కళ్యాణ్ రామ్ #NKR21 ది ఫిస్ట్ ఆఫ్ ఫ్లేమ్ విడుదల



తన తాతగారు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా, నందమూరి కళ్యాణ్ రామ్, దర్శకుడు ప్రదీప్ చిలుకూరితో చేస్తున్న తన 21 వ చిత్రం గ్లింప్స్ ని చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు #NKR21 ని నిర్మిస్తున్నారు. ది ఫిస్ట్ ఆఫ్ ఫ్లేమ్ అనే గ్లింప్స్ కళ్యాణ్ రామ్‌ని యాక్షన్‌ప్యాక్డ్ గా సరికొత్త గెటప్ లో ప్రజెంట్ చేసింది. వీడియోలో కళ్యాణ్ రామ్ తన పిడికిలిని చూపించడం తన క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్ గా వుంటుందో తెలియజేసింది. వీడియోలో పవర్ ఫుల్ గా కనిపించారు కళ్యాణ్ రామ్. ఈ హైబడ్జెట్ ఎంటర్‌టైనర్ విజువల్స్ గ్రాండ్ గా వున్నాయి. ఈ గ్లింప్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ 'సరిలేరు నీకెవ్వరు' సినిమాలో నటించిన విజయశాంతి చాలా గ్యాప్ తర్వాత ఈ సినిమాకి సైన్ చేశారు. ఇది కర్తవ్యం పాత్ర తరహాలో పవర్ ఫుల్ డైనమిక్ పాత్ర కానుంది. ఈ చిత్రంలో సోహెల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

# అల్లరి నరేష్ బచ్చల మల్లి ఫెరోషియస్ ఫస్ట్ లుక్



హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్ లో కనిపించబోతున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ ఈరోజు విడుదల చేశారు. అల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో కనిపించారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్ లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హైవోల్టేజ్ ఫైట్ సీక్వెన్స్‌లోని ఈ అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్, బచ్చల మల్లి ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అని సూచిస్తుంది. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోంది. రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. హీరో ఎమోషనల్ జర్నీ 1990 బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలో జరుగుతోంది. ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి.



# 'మహా రాగ్ని' టీజర్

ప్రముఖ నిర్మాత చరణ్ తేజ్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా చిత్రం మహారాగ్ని. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో బాలీవుడ్ స్టార్ నటులు కాజోల్, ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రభుదేవ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. వీరితో పాటు స్టార్ కాస్టింగ్ నసీరుద్దీన్ షా, సంయుక్త మీనన్, జిషు సేన్ గుప్తా, ఆదిత్య సీల్ తదితరలు నటిస్తునారు. ఈ చిత్రం నుంచి తాజాగా టీజర్ విడులైంది. టీజర్ మొదటి షార్ట్ నుంచి చివరి షాట్ వరకు అత్యంత ఉత్కంఠంగా రంజింపజేసింది. ఈ టీజర్ లో ముఖ్యంగా ప్రధాన క్యారెక్టర్ లను ఇంట్రడ్యూస్ చేశారు. ప్రభుదేవా స్వాగ్, యాక్షన్ సీక్వెన్స్ అదిరిపోయాయి. బ్యూటీ సంయుక్త మీనన్ చాలా ఇంటెన్స్ పాత్రలో కనిపిస్తున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. అలాగే నసీరుద్దీన్ షా క్యారెక్టర్ ను కూడా రివీల్ చేశారు. ఇక చివరిగా డైనమిక్ లేడీ, బాలీవుడ్ బ్యూటీ కాజోల్ ఎంట్రీనే అద్భుతంగా ఉంది. జాతరలో ఫైట్ చేసే సీన్, తాను చెప్పే డైలాగ్ గూజ్ బమ్స్ తెప్పిస్తున్నాయి. మహా రాగ్ని క్వీన్ ఆఫ్ క్వీన్స్ ట్యాగ్ లైన్ తో వచ్చిన ఈ టీజర్ అశేష ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ముఖ్యంగా టీజర్ లో విజువల్ ఎఫెక్ట్స్ అత్యద్భుతంగా ఉన్నాయి అని చెప్పవచ్చు. బాలీవుడ్ బాద్షా షారుఖాన్ నటించిన జవాన్ చిత్రానికి పనిచేసిన జీకే విష్ణు మహారాగ్ని చిత్రానికి సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తున్న విషయం తెలిసిందే. ప్రతి ఫ్రేమ్ లో ఆయన పనితనం గొప్పగా ఆవిష్కరించింది. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకి వెన్నుముక అనేది టీజర్ చూస్తేనే అర్థమవుతుంది. గూస్ బంప్స్ తెప్పించే బిజిఎం అందించాడు. టీజర్ కట్ చేసిన విధానం కూడా కట్టిపడేసింది. ఈ విషయంలో ఎడిటర్ నవీన్ నూలి పనితనం కనిపిస్తుంది. మరి ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ప్రొడక్షన్ వాల్యూస్ అండ్ ఆర్ట్ వర్క్ గురించి. విజువల్స్ చాలా రిచ్ గా ఉన్నాయి. కచ్చితంగా పాన్ ఇండియా ప్రేక్షకులు ఒక అద్భుతాన్ని చూడబోతున్నారని టీజర్ చూస్తేనే అర్థమవుతుంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించి మరో బ్రహ్మాండమైన అప్డేట్ వెలువలనుందని సమాచారం.



# గం..గం..గణేశా సక్సెస్ తో ఆనంద్ మొహంలో నవ్వు చూడాలని కోరుకుంటున్నా

ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "గం..గం..గణేశా". ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్ గా కనిపించనున్నారు. ఈ సినిమాను హైలైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. "గం..గం..గణేశా" ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. నేషనల్ క్రష్ రశ్మిక మందన్న అతిథిగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ "గం..గం..గణేశా" కు నాకు, కేదార్ కు సపోర్ట్ గా నిలిచిన వ్యక్తి విజయ్ మద్దూరి గారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా. ఆనంద్ స్మైల్ తో ఉంటాడు. మూవీకి 10, 12 గంటలు కష్టపడినా ఎప్పుడూ చిరాకు అనేది కనిపించదు. ఆనంద్ ను ఇప్పటిదాకా మిడిల్ క్లాస్ అబ్బాయిగా, మిడిల్ క్లాస్ హజ్బెండ్ గా చూశారు. కానీ ఈ సినిమాతో ఒక ఫంకీ క్యారెక్టర్ లో చూస్తారు. ఆనంద్ ఎమోషన్ బాగా చేయగలడు అంటారు కానీ ఈ మూవీతో కామెడీతో కూడా మెప్పించగలడు అనే పేరొస్తుంది. "గం..గం..గణేశా" ఖచ్చితంగా మీరు ఎంజాయ్ చేసేలా ఉంటుంది. అన్నారు. నేషనల్ క్రష్ రశ్మిక మందన్న మాట్లాడుతూ "గం..గం..గణేశా" ఈ టీమ్ అందరికీ ఎంత ముఖ్యమో నాకు తెలుసు. మనకంటూ ఒకరి సపోర్ట్ ఉండాలి. సినిమా ఇండస్ట్రీలోకి వచ్చాక నేను అది ఫీలయ్యాను. ఆనంద్ నాకు ఒక బ్రదర్. అతనికి తెలియదు అతని మీద నేను చాలా డిపెండ్ అవుతుంటా. ఈ సినిమా సక్సెస్ అందుకుంటే ఆనంద్ మొహంలో నవ్వు ఉంటుంది. ఆ నవ్వు చూడాలని కోరుకుంటున్నా. "గం..గం..గణేశా" సాంగ్స్ కు నేను డ్యాన్సులు చేశా అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.